


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 11 ఫిబ్రవరి 2026

పేజీలు 15





## బంగారు దుకాణంలో చోరీ

### 2.5 కిలోల వెండి ఎత్తుకెళ్లిన దొంగలు

**దుర్గంలోని బళ్లారి బస్టాండ్ లో దోపిడీ**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం లోని బళ్లారి బస్టాండ్ లో ఉన్న సయ్యద్ జువెల్లరీ అండ్ వర్క్స్ లో మంగళవారం తెల్లవారుజామున 5 మంది దొంగలు చొరబడి దోపిడీకి పాల్పడ్డారు. షాపు నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న సీసీ పుటేజీల్లో దొంగలు చొరబడిన తీరు, దొంగతనం చేసిన తీరు ప్రస్పుటం అయ్యాయి. అర్ధరాత్రి 3.15 నిమిషాలకు షాపు వద్దకు దొంగలు చేరుకున్నారు. షాపుకు ఉన్న షట్టర్ ను పెకిలించి, లోనికి చొరబడ్డారు.

మిగతా 2లో

**చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు,...**

**వృక్షాలపై వేటు.. పర్యావరణానికి చేటు..**

**బొగ్గు బట్టీలకు, ఫ్యాక్టరీలకు ఇటుక బట్టీలకు యథేచ్ఛగా అక్రమ కలప దందా**

**మండల వ్యాప్తంగా 12 పంచాయితీలలో చింత, వేప, కానుగ తదితర వృక్షాలు పంట పొలాలలో గుట్టలలో వనములలో గ్రామాలలో ఏపుగా పెరిగిన చెట్లను నేల కూలుస్తున్నారు, యథేచ్ఛగా అక్రమ కలప దందా అక్రమార్కులు చేసుకుంటూ వ్యాపారమే ధ్యేయంగా పెట్టుకొని పచ్చని చెట్లు నరికి దందా సాగిస్తున్నారు, ఈతతంగంపై అటవీ శాఖ అధికారులకు తెలిసిన ను చూసి చూడనట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు..**

# పట్టపగలే కలప అక్రమ రవాణా..!

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండలంలో దాదాపుగా 25 నుంచి 30 వరకు ఇటుక బట్టీలు ఉన్నాయి ఇటుక బట్టీలకు ఇటుకను కాల్చడానికి నిరంతరం ఎటువంటి అనుమతి లేకుండా వృక్షాలను తెగ నరికి వాటిని ట్రాక్టర్లో తీసుకొని వచ్చి ఇటుక బట్టీలలో ఆ కలపను వేసి వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు ఫారెస్ట్ అధికారులు మాత్రం



02



## ఆసుపత్రిలో దొంగతనాల నివారణ ఎప్పుడు..?

### పట్టపగలు దొంగతనాలకు పాల్పడుతున్న వైనం

**ఉద్యోగుల వాహనాలకే దిక్కులేదు !!**

**సెక్యూరిటీ ఏజెన్సీకి నెల నెల రూ.25 లక్షలు కట్టబెడుతున్నారు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగతనాలకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగతనాలు నిత్య కృత్యంగా మారాయి. పట్టపగలు దొంగలు యదేచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతున్న ఘటనలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటు న్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న శంకర్ అనే సిబ్బందికి సంబంధించిన ద్విచక్ర వాహనాన్ని సోమవారం సాయంత్రం గుర్తు తెలియని దుండగుడు యదేచ్ఛగా ఎత్తుకెళ్లిన ఘటన తీవ్రదుమారం రేపుతోంది. ప్రతినెల సెక్యూరిటీ ఏజెన్సీ వారికి 25 లక్షల రూపాయలను అప్పనంగా కట్టబెడుతున్న ఇక్కడి

మిగతా 3లో

### తిమ్మమాంబ ఉత్సవాలను

# అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం

**కదిరి/ఎన్.పికుంట, మేజర్ న్యూస్:**

**మహా శివరాత్రి పర్వదినాన్నిఎన్.పి కుంట మండలం తిమ్మమ్మమర్రిమాను వద్ద మూడు రోజులు ఉత్సవాలు నిర్వహించడం అనాదిగా వస్తోంది. ఈనెల 14 15,16 వ తేదీల్లో ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.**



మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అలాగే పెద్ద ఎల్లంపల్లి వద్ద 600 కిలోమీటర్లు పాదయాత్ర చేరుకోవడంతో మైలురాయిని సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాంతంలో కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు, యోగి వేమన మహా సమాధి, జరగబోయే తిమ్మమాంబ ఉత్సవాలు.

02



**ఈ ప్రాంత వాసులు ప్రతి ఒక్కరూ ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయండి**

**రానున్న రోజుల్లో మరింత పెద్ద ఎత్తున తిమ్మమాంబ ఉత్సవాలు నిర్వహిస్తాం**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట**




## ప్రొఫెసర్లుగా పదోన్నతి..

**అనంతపురం, మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్లుగా విధులు నిర్వహిస్తున్న ఐదు మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం జరిగిన పదోన్నతుల ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆనంద్ బాబు నాయక్, వాల్మీకి శ్రీనివాస్, పద్మశ్రీ, ప్రశాంతి లతోపాటు నతేష్ కుమార్ లకు పదోన్నతి లభించింది. వీరికి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించి ఆయా కళాశాలలో వారిని ప్రొఫెసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. త్వరలో వీరికి పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి.

# పట్టపగలే కలప అక్రమ రవాణా..!!

(మొదటి పేజీ తరువాయి)



ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధంగా ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారు.. వ్యాపారస్తులు రైతులకు బురిడీ మాటలు చెప్పి అతి తక్కువ ధరలకే వృక్షాలను కొనుగోలు చేసి వాటిని నేలకూల్చి వారికి అనువైన సమయాన్ని చూసుకొని వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ టన్నుల చొప్పున అమ్ముకుంటున్నారు, ఈ చెట్లు నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోయి చెట్లను నేల కూల్చి అధిక ధరలకు విక్రయిస్తూ అందిన కాటికి దండుకుంటున్నారు, దీంతో ప్రకృతి నాశనమైపోయి సకాలంలో వర్షాలు పడక అతివృష్టి అనావృష్టి కి దాపురిస్తుందని మేధావులు చర్చించుకుంటున్నారు, అధికా రుల అలసత్వంతో దళారులకు వరంగా మారిందని కలప దొరికిన కాటికి పరిశ్రమలకు, కర్ణాటక రాష్ట్రానికి తెగ నమ్ము కుంటూ అక్రమార్కులు యథేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారనే సమాచారం. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు పట్టించుకోలేదని విశ్వసనీయ సమాచారం, అక్రమ కలప రవాణా అటవీ శాఖ అధికారుల కను సన్నలలో జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి, అధికారులు కలప వ్యాపారస్తులతో చేతులు కలపడంతో వారి సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నదని ప్రచారం వినబడుతుంది, ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు అనుమానం రాకుండా అప్పుడప్పుడు తుతూ మంత్రంగా దాడులు నిర్వహించి కేసులు కట్టి అపరాధ రుసుము కట్టించుకొని మమ అనిపిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి, ఇది ఇలాగే కొనసాగితే వృక్షజాతి అంతమై పర్యావరణంలో మార్పులు వచ్చి ప్రకృతి విలయం సంభవిస్తుందని మేధావులు చర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రకృతిని కాపాడే ప్రయత్నాలు చేస్తారో లేదో మరి వేచి చూడాల్సిందే!!.

# బంగారు దుకాణంలో చోరీ

▸▸ మొదటి పేజీ తరువాయి




షాపులో ఉన్న సుమారు 2.50 కిలోల వెండి నగలు, ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అయితే బంగారు దొరకకపోవడంతో యజమాని ఊపిరి పీల్చుకున్నారు. ఈ చోరీలో సుమారు రూ.7 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు షాపు యజమాని హారున్ భాష తెలిపారు. ఉదయం 6గంటల సమయంలో షాపు తెరిచి ఉండడంతో అటుగా వెళుతున్న వారు గమనించి షాపు యజమానికి సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి చూడగా చోరీ జరిగినట్లు నిర్ధారించుకుని పోలీసులకు పిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించగా, మొత్తం పది నిమిషాల్లో చోరీ జరిగినట్లు సీసీ పుటేజీల ద్వారా తెలుసుకున్న పోలీసులు, ప్రత్యేక క్రైం బృందాన్ని రప్పించి వేలి ముద్రలు సేకరించారు. ప్రధాన రహదారిలో ఉన్న బంగారు దుకాణంలో చోరీ జరగడంతో పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు. గత ఏడాది నుండి అడపా దడపా పట్టణంలో ఏదో ఒకచోట చోరీలు జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పోలీసులు గస్తీ నిర్వహించే ప్రధాన రహదారిలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న షాపుల్లో దొంగతనాలు జరుగుతుండడంతో పట్టణ వాసులు ఆందోళనకు గురవుతున్నారు.

# నూతన పైప్ లైన్ పనులను పరిశీలించిన అధికారులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పైపు లైన్ పనులను ఆర్ డబ్ల్యూయస్ జేఈ రవీంద్రనాథ్ రెడ్డి పరిశీలించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలతో పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కేశవ,టిడిపి నాయకులు డేగల శ్రీనివాసులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





# సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్

పామిడి మేజర్ న్యూస్ : మంగళవారం సిసి రోడ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణం పరిధిలోని 19వ వార్డ్ పి కొత్తపల్లి గ్రామం నందు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ 13 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ... మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా నూతన సీసీ రోడ్లు కు శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పామిడి పట్టణం అభివృద్ధిలో భాగంగా 13 లక్షల రూపాయలతో సిసి రోడ్డు కు ఈరోజు భూమి పూజ చేయడం జరిగింది అని కచ్చితంగా పామిడి మండలం అభివృద్ధి చేసి చూపిస్తామని ఈ సందర్భంగా యువనేత శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. అలాగే స్థానికులు మాట్లాడు తూ ఎంతోమంది శాసనసభ్యులు ఎమ్మెల్యేలు వచ్చారు కానీ ఇంతవరకు పామిడి పట్టణం పరిధిలోని 19వ వార్డు పి.కొత్తపల్లి గ్రామాన్ని పట్టించుకున్న నాదుడు లేడు ఇక్కడ వున్నది కూడా ఎక్కవ మంది వైస్సార్సీపీ నాయకులు ఉన్నారు. అయినా ఎవరు ఏం చేసింది లేదు అలాంటిది గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి వెంటనే 13 లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగినది ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరియు గుమ్మనూరు కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు సంబంధిత అధికారి యంత్రాంగం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైబర్ భద్రతపై అవగాహన అవసరం : పి. హర్షలత



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: సైబర్ నేరాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ సెక్యూరిటీపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. హర్షలత అన్నారు. స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంగళవారం కళ్యాణదుర్గంలో సైబర్ సెక్యూరిటీ సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగంపై రూపొందించిన అవగాహన బ్రోచర్లను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శైలజారాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం పీఎం ఉషా పథకం కింద గుంతకల్లులోని ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాయోజకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పి. హర్షలత మాట్లాడు తూ.. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ వ్యక్తిగత సమాచారాన్ని జాగ్రత్తగా రక్షించుకోవాలని సూచించారు. కన్వీనర్ పి. సూర్య నాగిరెడ్డి మాట్లాడుతూ, ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, తప్పుడు వెబ్‌సైట్లు, నకిలీ సమాచారంపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెక్రటరీ కె. శ్రీధర్ మాట్లాడుతూ, సైబర్ భద్రతపై నిరంతర అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మమాంబ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం

▸▸ మొదటి పేజీ తరువాయి



ఈ ప్రాంత అభివృద్ధి, టూరిజం అభివృద్ధికై కోసం ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఫౌండేషన్ వారు ఉత్సవాలతో పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 14న సాయంత్రం తిమ్మమాంబ రథోత్సవాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 15న సాయంత్రం నాలుగు గంటల నుండి తిమ్మమ్మ కథ, ఆరు నుంచి ఏడు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఏడు నుంచి రాత్రి 10 గంటల వరకు ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లకి సేవ, కైలాసవాద్యం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, రాత్రి 10.30 గంటలకు రుద్రాక్ష ప్రసాదం, ఆపై తెల్లవారి నాలుగు గంటల వరకు తిమ్మమాంబ కథ, 16న ముగింపు కార్యక్రమం, పేరిణి నృత్యం, రాత్రి 8.30 గంటలకు ముగింపు సభ, తిమ్మమాంబ చరిత్ర కథ కార్య క్రమాలు ఉంటాయని తెలిపారు.

తిమ్మమ్మ ఉత్సవాలు సైతం పెద్ద ఎత్తున నిర్వహి స్తున్నామని, రానున్న రోజుల్లో మరింత గా ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మమాంబ ఆలయం వద్ద మ్యూజియం, పార్క్, స్తూపం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రాంత వాసులు ఈ మూడు రోజుల పండుగ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇషా ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

### వేరుశనగ మొక్క ఊడలు దిగేదశలో..

# జిప్సం వాడితే అధిక దిగుబడులు

**: ఏవో వెంకట కుమార్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రబీ సీజన్ లో వేరుశనగ సాగుచేసిన రైతులు.. పంట ఊడలు దిగు దశలో.. ఎకరాకు 200 కేజీల జిప్సం వేసుకున్నట్లయితే.. మంచిది దిగుబడిలో వచ్చే అవకాశం ఉందని అనంతపురం రూరల్ వ్యవసాయ అధికారి ఏ వెంకట్ కుమార్ తెలిపారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం మన్నిల, ఉప్పరపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వేరుశనగలో జిప్సం వాడకంతో.. పొలం బాగా గుల్ల పారీ ఊడలు ఎక్కువగా వచ్చి,ఎక్కువ దిగు బడి వచ్చి,కాయ సైజు నాణ్యతగా ఉండి నూనె శాతం కూడా పెరుగుననీ తెలిపారు. రాగి పంటలో షూట్ బోరర్ గమనించి దాని నివారణ చర్యలు తెలియజేశారు. ప్రతి రైతు ఫార్మర్ యాప్ ను లింకు ద్వారా ఇన్స్టాల్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు మీకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి రైతు రబీ సీజన్ లో సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాలనీ, రైతులే తమ పంటను నమోదు చేసుకునే అవకాశం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బి.మురళీకృష్ణ, భాగ్యశ్రీ, గ్రామ ఉద్యాన సహాయకులు జయ చంద్ర రెడ్డి, ఎంపీఈఓ అపర్ణ పాల్గొన్నారు.

# 101 బస్తాల బియ్యం బస్తాలను అందించిన జీకే కృష్ణ మూర్తి

**తన స్నేహితుడు రాయదుర్గం ఆర్.టి లక్ష్మి కాంత రెడ్డి ద్వారా ఐచర్ వాహనం ద్వారా తరలింపు**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం బెస్తరపల్లికి చెందిన బడుగుబలహీన వర్గాల నేత శ్రీ జీకే కృష్ణమూర్తి తన ఉదారతను చాటుకున్నారు. ప్రతి ఏటా సాగిస్తున్న తన సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది కూడా 101 బస్తాల బియ్యాన్నిఅన్నదాన నిమిత్తం శ్రీశైలం క్షేత్రానికి పంపించారు. శివరాత్రి రోజున క్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తులకు నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమం కోసం ఈ బియ్యాన్ని వినియోగించనున్నారు. బడుగు బలహీన వర్గాల నేత జీకే కృష్ణమూర్తి అందజేసిన ఈ బియ్యం బస్తాలను ఆయన స్నేహితుడు, రాయదుర్గం నివాసి లక్ష్మి కాంత రెడ్డి ద్వారా శ్రీశైలం క్షేత్రానికి సురక్షితంగా తరలిస్తున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం వెళ్తుంటారని, వారి ఆకలి తీర్చడమే ధ్యేయంగా ప్రతి ఏటా ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు కృష్ణమూర్తి తెలిపారు. శివయ్య దర్శనానికి వెళ్లే భక్తులకు సేవ చేయడం నా పూర్వజన్మ సుకృతం. ప్రతి ఏటా శివరాత్రికి భక్తుల ఆకలి తీర్చే ఈ మహా యజ్ఞంలో భాగస్వామినికావడం సంతోషంగా ఉంది," అని జీకే కృష్ణమూర్తి పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా క్రమం తప్పకుండా అన్నదానానికి బియ్యం పంపిస్తున్న కృష్ణమూర్తి ని, ఆ బియ్యాన్ని చేరవేస్తున్న రాయదుర్గం వైసీపీ సీనియర్ నాయకుడు ఆర్. టి.లక్ష్మి కాంత రెడ్డి ని భక్తులు స్థానికులు అభినందిస్తున్నారు. పుణ్యక్షేత్రానికి వెళ్లే యాత్రికుల పట్ల వారు చూపిస్తున్న ఈ చొరవ ఎందరికో ఆదర్శప్రాయం.

ఆసుపత్రిలో

# దొంగతనాల నివారణ ఎప్పుడు..?

▸ మొదటి పేజీ తరువాయి

వస్తువులకు మాత్రం ఎలాంటి భద్రతా లేకుండా పోయింది. గతంలోనూ ఆపరేషన్ థియేటర్లో విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ సిబ్బందికి సంబంధించిన యాక్టివా వాహనాన్ని పట్టపగలు ఎత్తుకెళ్లిన ఘటన చోటు చేసుకున్న నేపథ్యంలో ఇప్పటివరకు దాని ఆచూకీ కనిపించలేదు. కనీసం దానిని వెతకాలని కూడా ముందుకు సాగలేదు.

**మిస్ అయితే అంతే సంగతులు..:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగలు బీభత్సం సృష్టిస్తున్న యథేచ్ఛగా ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళుతున్న సెల్ ఫోన్ లను ఎత్తుకెళ్లిన కనీసం వాటిని కట్టడి చేయాల్సిన కనీస బాధ్యతలను కూడా నిర్వర్తించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే వారు తమ విలువైన వస్తువులు ఎప్పుడు మాయమైపోతాయో అర్థం కాని పరిస్థితిలో భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ బ్రతికే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దొంగలకు నిలయంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటి పడితే ఏ వాహనానికి సంబంధించిన ఏ విలువైన వస్తువు ఎత్తుకెళ్తారో అనే భయం పెద్ద ఎత్తున పట్టుకుంది.

**సెక్యూరిటీ కి 25 లక్షల బిల్లు :** ప్రతినెల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ప్రభుత్వ ఖజానా నుంచి ఏకంగా సెక్యూరిటీ ఏజెన్సీకి ప్రతినెల



25 లక్షల మేర అప్పనంగా కట్టబెడుతున్నారు. ఆసుపత్రిలో మాత్రం విలువైన వస్తువులకు ఇక్కడి వ్యవహారానికి ఏమాత్రం భరోసా లేకుండా పోయింది. నిత్యం దొంగతనాలకు నిలయంగా మారిన నేపథ్యంలో వాటిని కట్టడి చేయాల్సిన బాధ్యతలను పూర్తిగా విస్మరించారు. ఇక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది సెక్యూరిటీ సూపర్వైజర్లు ఇక్కడి ఉన్నతాధికారులకు జెడ్ ప్లస్ ప్రోటోకాల్ పాటించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడి అధికారులకు ప్రోటోకాల్ పాటించాలని నిబంధన ఏమాత్రం లేకపోయినా రోగులను ఇబ్బంది పెట్టుకుంటూ కొందరు సెక్యూరిటీ సిబ్బంది అత్యుత్సాహంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం కూడా మానసిక ఆనందాన్ని పొందుతూ తాము రాజకీయ నాయకుల లాగా వ్యవహరిస్తున్నారు. వారు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తే చాలు అంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# పుట్టిన గడ్డపై పూర్వ విద్యార్థి మమకారం...పాఠశాల అభివృద్ధికి భారీ విరాళం



శెట్టూరు, మేజర్ న్యూస్ : తాను చదువుకున్న పాఠశాల బాగుండాలి, తనలాగే మరెంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉదాత్తమైన ఆశయంతో ఒక పూర్వ విద్యార్థి తన ఉదారతను చాటుకున్నారు. మాకొడి గ్రామానికి చెందిన ఏం నవీన్ కుమార్, ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా స్థిరపడినా, తన ఊరిని, చదువుకున్న బడిని మరువలేదు. ?పాఠశాల అభివృద్ధి కోసం నవీన్ కుమార్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం రూ.50,000లు విరాళాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా నగదు రూ.25,000లు నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారికి అందజేశారు. వస్తు రూపంలో మిగిలిన రూ.25,000లతో పాఠశాలకు అవసరమైన విద్యా సామాగ్రిని త్వరలోనే సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. నేను ఈ స్థాయిలో ఉండటానికి పునాది వేసింది ఈ పాఠశాలనే. అందుకే నా వంతుగా పాఠశాల అభివృద్ధికి చిన్న సహాయం చేస్తున్నానని ఈ సందర్భంగా నవీన్ కుమార్ పేర్కొన్నారు. నవీన్ కుమార్ చూపిన చొరవను అభినందిస్తూ, ఆయనకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# చురుకుగా సాగుతున్న రోడ్డు పనులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండల పరిధిలోని బండూరు, ఉద్దేహాల్ మెటల్ రోడ్డు పనులు చురుకుగా సాగుతున్నాయి. గత ఎన్నేళ్లుగా ఈ రహదారి అధ్వానంగా ఉండడంతో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు జోక్యంతో పనులు ప్రారంభించారు. ఈ రహదారికి ఎర్ర మట్టి వేసి సుందరంగా రోడ్డును తయారు చేశారు. దీంతో రాకపోకలు సాగుతున్నాయి. కాంట్రాక్టర్ సూపర్వైజర్ దగ్గరుండి ఈ పనులు చేయిస్తున్నారు. ఈ రోడ్డుకు నాణ్యత పాటించి మరమ్మతులు చేపడుతున్నారు.

# మత్తు పదార్థాలు వద్దు .. బతుకు బుగ్గి చేసుకోవద్దు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: పెద్దవడగూరు గ్రామంలో ఈ రోజు ఉదయం ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు మరియు గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాల కు బానిసలైతే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన తెలిపారు.

# పూర్వ విద్యార్థి, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేత



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి హుస్సేన్ పీరా మొన్న జరిగిన డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం జరిగింది. పూర్వ విద్యార్థి చదివిన పాఠశాలకి బడి రుణం తీర్చుకోవాలి అనే కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, జామెట్రీ బాక్సులు, స్కేలు, పెన్నులు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను ఉచితంగా అందించడం జరిగింది. ఇదే పాఠశాలలో చదివి డ్రిల్ టీచర్ ఉద్యోగం సంపాదించిన హుస్సేన్ పీరాకు పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్ఎం ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. తాను చదువుకున్న పాఠశాలలో తనకు సత్కారం చేసినందుకు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రహ్మసముద్రం పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడుగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామాంజనేయులు, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మర్రిస్వామి, వెంకట్రాముడు, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు కౌలు రైతులు తరలిరావాలి

**కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ముష్టూర్ వెంకటేశులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షకుల హక్కులను కాలరాసే నల్ల చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ముష్టూర్ వెంకటేశులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నియోజకవర్గ కౌలు రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ నగదు సాయాన్ని కౌలు రైతులకు అందించి ఆదుకోవాలని అన్నారు. నూతన కౌలు చట్టాలను తీసుకురావాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కౌలు రైతులందరికీ కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, వారికి పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసి, వారికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల నాయకులు సుంకన్న, హరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలి

**ఎంఈఓ 2 తిమ్మప్ప**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : విద్యార్థినిలు పట్టుదలతో కష్టపడి చదివి పదో తరగతి ప్రధాన పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు. మంగళవారం మండలంలోని తట్రకల్లు కస్తూరుబా గాంధీ విద్యాలయాన్ని ఎంఈఓ 2 తిమ్మప్ప సందర్శించారు. పదో తరగతి ఉత్తీర్ణతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న నూరు రోజుల కార్యాచరణ ప్రణాళికను ఎంఈఓ 2 పరిశీలించారు. తరచూ ప్రధాన పరీక్షల్లో అడిగే ప్రధాన పాఠ్యాంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేపు మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశం 12వ తేదీ (గురువారం) నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ రఫీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం పది గంటలకు ఉంటుందన్నారు. పంచాయతీ గౌరవ సభ్యులు సమావేశానికి హాజరుకావాలని కోరుతున్నట్లు తెలిపారు. సమావేశంలో అజెండాలో పొందవలసిన అంశాలపై చర్చ జరుగుతుందన్నారు.

# పయ్యావుల రామప్ప విగ్రహం ప్రతిష్టకు ఏర్పాట్లు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయం సమీపంలో పయ్యావుల రామప్ప విగ్రహం ఏర్పాటు చేయడానికి ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. బొమ్మనహాళ్ మండలానికి మంచి పేరు ప్రతిష్టలు ఉన్న పయ్యావుల రామప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఆయన బంధువులు మండల ప్రజలు సహకారంతో ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే రామప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

# మూతపడిన బొమ్మనహాల్ పశు వైద్యశాల



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండల కేంద్రంలోని పశు వైద్యశాల మంగళవారం మూడు గంటలకే మూతపడింది. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం 5 గంటల వరకు తెరుచుకోవలసిన పశువైద్యశాల ముందుగానే మూతవేశారు. దీంతో రైతులు పశువులు చికిత్స కోసం వచ్చి వెనుక తిరిగి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం ప్రతి మండల కేంద్రంలోనూ పశువైద్యశాలను ఏర్పాటు చేశారు. రైతులకు అందుబాటు లేకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తహశీల్దార్‌కు ఘనంగా సన్మానం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ రెవిన్యూ తహసీల్దార్ సి మునివేలుకు, సింగల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున కు బొమ్మనహాల్ చౌకదానపు డీలర్లు మంగళవారం ఘనంగా సన్మానించారు. నాలుగు నెలలకు సంబంధించి డీలర్లకు ప్రభుత్వం వారికి రావలసిన కమిషన్ విడుదల చేయడంతో ఈ సన్మానం చేశారు. వీరిద్దరికీ పూలమాలవేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**

**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 375/General Funds/2025-26/TO |
| 2. | Scope of Work | Construction Community hall Building in 23 Division in Ananthapuramu Municipal Corporation |
| 3. | Number of works | 01 Nos |
| 4. | Estimate Cost | Rs. 39.80 Lakhs |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https:// tender.apeprocurement.gov.in

Commissioner
Municipal Corporation
ANANTAPURAMU.

## ఘనంగా టీడీపీ నాయకుడు ధర్మతేజ జన్మదిన వేడుకలు





కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక నందు టీడీపీ నాయకుడు నిరంతరం పార్టీ కోసం, కార్యకర్తల కోసం, కార్యకర్త కష్టం అంటే నేనున్నా అంటూ ముందు నిలబడే నాయకుడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం ప్రజాసేవ కోసం పరితపించే నాయకుడు దేవినేని ధర్మతేజ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు..కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేషులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డిష్ మురళి, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, సర్పంచులు బొజ్జన్న, లాల్ కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు అబ్దుల్ రహిమాన్, గౌని శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంతరెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణమోహన్, కొల్లాపూరి, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, కామక్కపల్లి నాగరాజు, దొణస్వామి, మంజునాథ్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరి పరిస్థితుల్లో సిజేరియన్ చేయాలి

### డీఎంహెచ్ఓ.డా. ఈ బి. దేవి



అనంతపురం, మేజర్ న్యూస్ : సాధారణ కాన్పు సాధ్యం కాని సందర్భంలో సిజేరియన్ చేయాలని అలా అని సిజేరియన్ అవసరం లేని కాన్పులకు సిజేరియన్ చేయడం సరైనది కాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ బి దేవి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో జిల్లాలో గత నెలలో జరిగిన మాతృ శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్లూరు మండల పరిధిలో పసాల సరస్వతి అనే మహిళ కాన్పు సందర్భంగా మరణించడంపై విచారణ చేస్తూ సంబంధిత వైద్యులు సిబ్బందిపై మండిపడ్డారు. ఆ మహిళకు సకాలంలో సిజరిన్ చేసి ఉండవలసినదని విశ్లేషించారు. మృతురాలి కుటుంబ సభ్యులు సిజరిన్ వద్దన్నారని అందువల్ల తాము చేయలేకపోయామని సంబంధిత డాక్టర్ చెప్పడం పట్ల అభ్యంతరము వ్యక్తం చేశారు. పరిస్థితు లకు అనుగుణంగా కాన్పులు జరపాలని తద్వారా మాతృ మరణాలు నివారించాలని, కుటుంబ సభ్యులకుసకాలంలో అవగాహన కల్పించ వలసిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా వైద్యాధికారి పేర్కొన్నారు. అవగాహన కల్పించకపోయిన మహిళా సూపర్వైజర్, ఆరోగ్య కార్యకర్త, ఆశలకు మెమోలు జారీ చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది గర్భవతులకు సరైన అవగాహన ,ఆరోగ్య విద్య అందించాలని కోరారు. అలాగే మహిళా కాన్పు విషయంలో సిజేరియన్ అవసరమైన సందర్భంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన తాడిపత్రిలోని నిహార ఆసుపత్రికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా జరిగిన ఆరు శిశు మరణాలపై కూడా సమీక్ష నిర్వహించి భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు వివరించారు. అలాగే భవిష్యత్తులో మాతృ మరణాలు శిశు మరణాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన పలు విషయాలను తెలియపరిచారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే పోషకాహారం తినేలాగా ఏఎన్ఎం,ఆశా తగు చర్యలు తీసుకోవాలని, గర్భం దాల్చి రిజిస్ట్రేషన్ అయిన వెంటనే వారికి అందించేటువంటి వైద్య సేవలు అలాగే డెలివరీ తర్వాత 42 రోజులు పాటు తల్లి బిడ్డకు అందించేటువంటి వైద్య సేవలు పట్ల నిర్లక్ష్యం లేకుండా వైద్య సేవలు అందించినట్లయితే తల్లి బిడ్డ మరణాలను అరికట్టవచ్చని తెలియజేశారు. తక్కువ బరువుతో తో పుట్టిన పిల్లలను గుర్తించి వారిని వెంటనే న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చేర్పించాలని ఆదేశించారు. అంతిమంగా మాతృ మరణాలు శిశు మరణాలు జరగకుండా సంబంధిత అనుబంధ శాఖలతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ.డాక్టర్. శేషు భూషణ్ రెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ రేణుక, చిన్నపిల్లల విభాగం వైద్యులు డాక్టర్ దినకర్,లోకనాథ్, అనస్థీషియా విభాగం డాక్టర్ సోమశేఖర్, అలాగే డిఎంహెచ్వో కార్యాలయ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ విష్ణుమూర్తి, డిపిహెచ్ఎన్ఓ ప్రమీల, హేమలత, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి గ్రామ కమిటీలు 95శాతం ఏర్పాటు

### జగనన్న తోడుగా విశ్వ అన్నకు అండగా మేముంటాం - మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు ఇంటిలో వైఎస్ఆర్ పార్టీ గ్రామ కమిటీలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రతినిధి ఈరన్న ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్ మచ్చన్న, నాయకులు శ్రీనివాసులు, కర్ణాకర్, పురుషోత్తం రాజు, పాతన్న, పూల ప్రసాద్, బాబు రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ నాయక్, సంతోష్ నాయక్, దేవేంద్ర నాయక్, పాతన్న పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రతినిధి, నాయకులు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీలను 95 శాతం ఏర్పాటు చేశామని, దాదాపు 75% డిజిటల్లైజేషన్ చేసామని, ఇప్పటివరకు 890 మంది పార్టీకి సంబంధించిన కార్యకర్తలను డిజిటల్లైజేషన్ చేయడం జరిగిందని, పార్టీ నాయకత్వం అంత సమిష్టిగా అన్ని పంచాయతీల్లో కూడా బాధ్యత గా సమన్వయంతో రచ్చబండ సమావేశం ఏర్పాటు చేసి, జగనన్న తోడుగా, విశ్వ అన్నకు అండగా కమిటీలలో అందరూ కూడా సామాజికంగా పార్టీకి అంకితంతో పనిచేసే వారిని తీసుకోవడం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డులో కల్తీ జరిగింది, కల్తీపాలు, నెయ్యితో, కొవ్వుతో లడ్డు తయారు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం పట్ల రాష్ట్ర ప్రజలు, జిల్లా ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మోసపు మాటలు మాట్లాడడం భక్తులు మనోభావాలను దెబ్బతీయటమే అని అన్నారు. సుప్రీంకోర్టు, సిబిఐ, సిట్ ఏర్పాటు చేసి ప్రధాన ల్యాబ్ లో నివేదికల పాల్లో గాని నెయ్యిలో గాని కల్తీ జరగలేదని తెలిపిన కూడా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మరల రసాయనాలు కలిశాయని, అలాగే శ్రీశైలంలో లడ్డులో కూడా కల్తీ జరిగిందని, రసాయనాలతో లడ్డు తయారు చేశారని చెప్పడం బాధాకరమన్నారు. ఇలా మాట్లాడుతున్న కూటమి ముఖ్యమంత్రిని ప్రభుత్వంలో భాగస్వామ్యమైన బిజెపి పార్టీ కల్తీ లడ్డు గురించి మాట్లాడటంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రారంభమైన బుగ్గ రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు..









### - మొదటిరోజు యాగశాల ప్రవేశం, గోపూజ, ఆలయ ప్రదక్షిణం ప్రత్యేక పూజలు

### - ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా సహాయ కమిషనర్

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన పురాతన క్షేత్రమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు మంగళ వారం ఆలయంలో ప్రారంభ పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం విద్యుత్ దీప కాంతులతో, పలు రకాల పూలతో బహు సుందరం గా అలంకరించారు. యాగశాల ప్రవేశం, గోపూజ, ఆలయ ప్రదక్షిణం, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ చంద్రమోహన్, ఈవో రామాంజ నేయులు వివరించారు. ఈనెల 20 వరకు కొనసాగే ఉత్సవాలకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశామని తెలిపారు. అర్చకులు శివపార్వతుల కు తెల్లవారుజాము నుంచి అర్చనలు,అభిషేకాలు ప్రత్యేక పూజ్య కార్యక్రమాలు నిర్వహించారు.

**ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా సహాయ కమిషనర్ :** శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానమును అనంతపురం జిల్లా సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మహాశివరాత్రి సందర్భంగా భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆలయ ఈ.వో కి పాలకమండలి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ తనిఖీ అధికారి వన్నూర్ స్వామి, ఆలయ ఈవో సి.రామాంజనేయులు, అర్చకులు రవి శర్మ,,శంకరయ్య శర్మ, మహాదేవ శర్మ,నందీశర్మ పాల్గొన్నారు.

## రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌కు రఘు సైనిక్ స్కూల్ విద్యార్థి ఎంపిక..

### డైరెక్టర్లు రాఘవేంద్ర, గురు ప్రసాద్ కృషికి ప్రశంసలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. బెంగళూరులోని రాష్ట్రీయ మిలిటరీ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో ఈ పాఠశాలకు చెందిన తేజ్ కుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు రాఘవేంద్ర, గురు ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి తేజ్ కుమార్ క్రమశిక్షణతో కూడిన కఠిన శ్రమ, పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. జాతీయ స్థాయి పోటీని తట్టుకుని, ప్రతిష్టాత్మకమైన మిలిటరీ స్కూల్లో సీటు సాధించడం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తేజ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను రక్షణ దళాలలో ఉన్నత స్థానాలకు చేర్చేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని డైరెక్టర్లు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## భావి భారత పౌరుల కోసం 'గురు'తర బాధ్యత

### శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపుతో విద్యా వంతుల్లో కదిలికలు స్పందిస్తూ విరాళాలు ప్రకటన





శెట్టూరు, మేజర్ న్యూస్ : అక్షరాలు నేర్పే గురువే.. ఆ బడి బాగు కోసం ఆర్థిక సాయం అందించి ఆదర్శంగా నిలిచారు. మాకొడికి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు విఏ వెంకటేశులు, తాను పుట్టి పెరిగిన ఊరి పాఠశాల అభివృద్ధి కోసం తన ఉదారతను చాటుకున్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం వెంకటేశులు రూ.40,116లు నగదును స్వచ్ఛందంగా విరాళంగా ప్రకటించారు. ఈ విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకి, ఉపాధ్యాయ బృందం సమక్షంలో అందజేశారు. వెంకటేశులు ప్రస్తుతం మాకొడికి తాండాలో ఎస్ జీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన వృత్తి పట్ల ఉన్న మక్కువతో పాటు, గ్రామంలోని విద్యార్థులు మెరుగైన వసతులతో చదువుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ సాయం అందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే పాఠశాలలను బలోపేతం చేసుకోవడం మన అందరి బాధ్యత. నా వంతుగా ఈ చిన్న సహాయం అందించడం సంతోషంగా ఉంది అని ఉపాధ్యాయుడు వెంకటేశులు పేర్కొన్నారు.

## పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



తనకల్లు, మేజర్ న్యూస్: ప్రజల భద్రతే లక్ష్యంగా శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ సమీపంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో విస్తృత స్థాయి కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లను, పాత కేసుల్లో ఉన్న నిందితుల నివాసాలను పూర్తిగా తనిఖీ చేశారు. మొబైల్ స్కానర్ క్రైమ్ డిటెక్షన్ పరికరాల సాయంతో అనుమానితులను పరిశీలించారు.అదేవిధంగా ప్రాంతంలో సంచరిస్తున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి 20 మోటార్ సైకిళ్లు, 10 ఆటోలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది.. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలించి రికార్డులను ధృవీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివనారాయణ స్వామి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ సీఐ నాగేంద్ర, పీఎస్ సీఐ నిరంజన్ రెడ్డి, ముదిగుబ్బ సీఐ శివ రాముడు, ఎస్సైలు మక్బూల్, సుమతి, కృష్ణమూర్తి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట




కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని మదనపల్లి రోడ్డు ఆల్ ఖైర్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు ట్రస్ట్ నిర్వాహకులు అన్సర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేద కుటుంబాలకు ఆల్ ఖైర్ వెల్ఫేర్ ట్రస్ట్ నిత్యావసర సరుకులను పంపిణీ చేశామని వారు తెలిపారు. ప్రస్తుతం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న వారికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నీసా, టీడీపీ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, బహద్దీన్, కౌన్సిలర్ అల్తాఫ్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాల వద్ద నిర్వాహకులు
## ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

– ఎస్సై సతీష్



నల్లమాడ, మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలం లోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని, మండలంలోని ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు, కలగకుండా భద్రత చర్యలు తీసుకోవాలని నల్ల మాడ ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. మండలంలోని రాగానిపల్లి శివాలయం, ఎద్దుల వాండ్ల పల్లి లోని అక్కదేవతల దేవాలయం, వంకర కుంట సమీపాన భవ నాసిని ఆశ్రమాన్ని ఎస్సై సతీష్ కుమార్ ఆలయాలను సందర్శించారు. ఆలయాల నిర్వాహకులతో చర్చించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరాల ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయాలు, ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. భద్రత చర్యలలో భాగంగా దేవాలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఆలయ ధర్మకర్తలకు సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

### ప్రజల హక్కులు, సేవలకు
## విఘాతం కలిగితే చర్యలు

**– జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ విజయభారతి సయాని**






ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సమానత్వానికి, హక్కులకు, గౌరవానికి, స్వేచ్ఛకు విఘాతం కలిగిన, ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అందించే పౌరసేవలలో లోపాలు నిర్లక్ష్యం ఉన్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించిన వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయ భారతి సయాని తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని విజయభారతి సయాని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, పౌరుల విధుల పరి రక్షణ నిమిత్తం జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలు చేపడుతుందని, అలాగే ప్రభుత్వం ప్రజలకు వివిధ శాఖల నుండి అందించే సేవా లోపం , నిర్లక్ష్యం ఉన్న, ప్రజల హక్కులు ఆస్తులకు వికాసం కలిగిన తమ దృష్టికి తెచ్చిన సంబంధిత శాఖల దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి రస్తా, భూ తగాదాలు, అసైన్డ్ భూములు, పట్టా భూములు, రెవెన్యూ సేవలపై తమకు ఫిర్యాదు చేశారన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అందజేసే ఫిర్యాదులు, అర్జీల పట్ల సిబ్బంది తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించి రసీదులు అందించాలని, ఫిర్యాదు ప్రగతిపై ఫిర్యాదుదారునికి సమాచారం తెలియజేయాలని వారిపట్ల గౌరవంగా మెలగాలని సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం లో గతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మండల వ్యాప్తంగా గల భూములకు సంబంధించిన రికార్డులు దగ్ధమై అయ్యాయని, తగినంత సిబ్బంది లేకపోవడం, మూడు రోజుల క్రితమే నూతన తాసిల్దార్ పదవి బాధ్యతలు చేపట్టడం వలన సమస్యల పరిష్కారంలో ఆలస్యం అవుతుందని తెలిపారన్నారు. ఉన్న సిబ్బంది సమన్వయ పరచుకొని ఫిర్యాదుదారుల అర్జీలు, ఫిర్యాదులు తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల కోసమే అధికారులు పని చేయాలని ప్రజలు సైతం అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు సక్రమంగా పనిచేయకపోయినా, తమ హక్కులకు భంగం కల్పించిన తమ దృష్టికి తెచ్చిన వాటిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నారాయణ స్వామి, ఎంఈఓ రమణప్ప, రెవెన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

### రూ.50 లక్షల పరికరం
## నిరుపయోగం

**మరమ్మత్తులతో తీవ్ర నిర్లక్ష్యం**

**నిరుపయోగంగా మారిన ఎక్స్ రే పరికరం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి**



అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 10: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో 50 లక్షల విలువచేసే ఎక్స్ రే పరికరం నిరుపయోగంగా మారింది. అధికారులలో నెలకొన్న తీవ్రమైన నిర్లక్ష్యం రోగుల పట్ల లేని చిత్తశుద్ధి కారణంగానే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. గత మూడు నెలల క్రితం అధికారుల నిర్లక్ష్యం కారణంగా వారి అవినీతి అక్రమాలతో నిర్మించిన నిర్లక్ష్యపు పిఓపి కారణంగా కొద్దిపాటి నీటి కారణంగా నీరు పిఓపి లో చేరి ఏకంగా ఉద్యోగుల మీద పడే ప్రమాదం ఏర్పడింది. దీంతో ఒక్కసారిగా 50 లక్షల విలువ చేసే పరికరం పై పడుతుందని ఇలా ముసుగు కప్పి ఇక్కడి అధికారులు చేతులు దులుపుకున్నారు. రోజు వందల సంఖ్యలో వేల సంఖ్యలో వస్తున్న రోగులకు ఉపయోగపడుతుందని ఇంగిత జ్ఞానాన్ని కూడా మరిచిపోయి వారు తాము చేస్తున్న దౌర్భాగ్యమైన విధానాలతో రోగుల ఇబ్బందులు ఏమాత్రం పట్టని అధికార యంత్రాంగం నేపథ్యంలో ఇలా ముసుగు తొడిగి వదిలేసారు. సంబంధిత అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు చొరవ తీసుకొని దానికోసం ప్రత్యేకంగా ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంగిత జ్ఞానాన్ని పూర్తిగా విస్మరించారు. దీంతో గత నెల తరబడి ఇలా నిరుపయోగంగా మరమ్మతుకు వెళ్లే పరిస్థితికి దాపురించింది. దీనికి పూర్తిగా ఇక్కడి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం అంటూ అక్కడి ఉద్యోగులే వారిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. చిత్తశుద్ధి లేని అధికారులు ఇక్కడ బాధ్యతలు చేస్తున్న నేపథ్యంలో వారు తమ స్వార్థం కోసం తమకు వచ్చే మామూళ్ల కోసం వెల్లారుతున్నారే తప్ప రోగుల బాధలు ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ విమర్శిస్తున్నారు.

### అగ్ని ప్రమాద బాధితురాలికి
## నిత్యావసర సరుకుల పంపిణీ

**– బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం: హరీష్ బాబు**





శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధిమేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం తిక్కస్వామి నగర్‌కు చెందిన తాడిపత్రి వెంకటలక్ష్మి నివాసం మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, ఫర్నిచర్, వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయి సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు బాధితురాలు వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తక్షణమే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు సమాచారం అందించి, ధర్మవరం ఎమ్మార్వో సురేష్, విద్యుత్ శాఖ ఏ.డి. నరసింహారెడ్డి లతో కలిసి ఘటనపై సమగ్రంగా పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాల్సిన అవసరాన్ని గుర్తించిన హరీష్ బాబు, వెంకటలక్ష్మికి 25 కిలోల బియ్యం, కంది పప్పు, నిత్యావసర సరుకులను అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అలాగే ఈ ఘటనను రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి దృష్టికి, అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు హామీ ఇచ్చారు.



### శ్రీవారి హుండీ ఆదాయం
## రూ. 91.29 లక్షలు

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, సిబ్బంది లెక్కింపు చేపట్టారు. 54 రోజులకు గాను రూ.91,29,512 నగదు, నాలుగు గ్రాముల బంగారం, 170 గ్రాముల వెండి, కెన్యా 400 (శిల్లింగ్స్) కెనడా డాలర్ –5, సింగపూర్ –2 హుండీ ద్వారా వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపు లో పర్యవేక్షణఅధికారి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఎంజీ రోడ్డు మేనేజర్ రామకృష్ణారెడ్డి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల అభివృద్ధి, ఆటంకాలపై అవగాహన కార్యక్రమం

**- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ డాక్టర్ చెన్నారెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఇన్చార్జ్ డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీల్ అధ్యక్షతన చిన్న పిల్లలలో వచ్చు అభివృద్ధి ఆటంకాలు గురించి, చిన్నపిల్లలపై లైంగిక దాడులు గూర్చి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయ్ కుమార్, సైకియాట్రీ డిపార్ట్మెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ ప్రేమ్ కుమార్ పాల్గొని పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సోమశేఖర్, మలేరియా అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ చిన్నపిల్లల లో వచ్చు అభివృద్ధి నిరోధకాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో డిస్టిక్ టి ఓ టి అయిన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు నుండి కాన్పు వరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి సేవలు అందుతాయో, పుట్టినప్పుడు నుంచి ఐదు సంవత్సరాలు వరకు చిన్నపిల్లలకు వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ గురించి తెలియజేశారు. సైకియాట్రీ డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన డాక్టర్స్ మాట్లాడుతూ సమాజంలో చిన్నపిల్లల పైన జరిగే లైంగిక దాడుల గురించి సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమమునకు ధర్మవరం రెవెన్యూ డివిజన్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దర్శినమల, తాడిమర్రి, ముదిగుబ్బ, బత్తలపల్లి, కనగానపల్లి, ఎన్ ఎస్ గేట్, రామగిరి, పేరూరు నుండి వచ్చిన ఎం ఎల్ హెచ్ పి ఎస్ పాల్గొన్నారు.

# 5వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే టోర్నమెంట్లో ధర్మవరం చిన్నారుల ప్రతిభ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆదివారం రోజున హైదరాబాద్ లో జరిగిన 5వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్ లో ధర్మవరం చిన్నారులు తమ ప్రతిభను కనబరిచారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే టోర్నమెంట్ లో ధర్మవరం నుంచి ఏడు మంది పిల్లలు కరాటే మాస్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో వెళ్లిన చిన్నారులు అక్కడ జరిగిన కరాటే టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ వెంకటేష్ మాట్లాడుతూ మెడల్స్ సాధించిన చిన్నారులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మంగళవారం రోజున సంతమార్కెట్ వద్ద ఉన్న గవర్నమెంట్ స్కూల్ నందు ఘనంగా సత్కరించారు. వీరిలో పునీత్ (గోల్డ్ మెడల్), కుశాల్, నమ్రత సాయి, (సిల్వర్ మెడల్), వంశీకృష్ణ, వేదశ్రీ, ప్రణవి, శశాంక్, (బ్రాంజ్ మెడల్స్) సాధించారాని తెలిపారు. అదేవిదంగా మార్కెట్లో లో గల గవర్నమెంట్ స్కూల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు కరాటే శిక్షణ జరుగుతుందని ఈ పిల్లలతో పాటు కరాటే లో శిక్షణ తీసుకోవాలనుకున్న వారు ఇక్కడికి వచ్చి కరాటే నేర్చుకోవచ్చుని పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలోకి వెళ్లకుండా ఉపాధి హామీ నిధులు డ్రా..

**ఉపాధిహామీ అధికారులు కి షోకాజ్ నోటీసులు జారీ...**



**లేపాక్షి మేజర్ న్యూస్:** – మండలం కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ నరసింహులు పీడీ విజయంద్ర ప్రసాద్,ఉపాధిహామీ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మండలం లోని ఉపాధిహామీ పథకం ద్వారా గత సంవత్సరం కాలం పాటు నిర్వహించిన మండల అభివృద్ధి కి మంజూరు అయిన పనులకి సంబందించిన రికార్డు లను వెంటనే ఆన్లైన్ నందు నమోదు చేయకుండా నిధులు డ్రా చేశారని పిడి విచారించడం జరిగింది.అధికారులు పనిచేయడం లో జిల్లా లోనే మండలం చాలా వెనుకబడి ఉండటం తో మంగళవారం నాడు అలసత్వం వహించిన ముగ్గురు అధికారులకు పిడి విజయేంద్ర ప్రసాద్ షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. మూడు రోజుల లోపు పనితీరు లో మార్పు రాకపోతే వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. సమయపాలన పాటించకుండా క్షేత్ర స్థాయి పనులకి కానీ, రికార్డు లు సరిగా నమోదు చేయకపోవడం తో ఈ ఆర్థిక సంవత్సరం లో మండలం అభివృద్ధి కి మంజూరు అయిన పనులను చేయడానికి వీలు లేకుండా ఉన్నది అని కావున పెడింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యుటీ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీడి శివానంద నాయక్ , ఏపీ ఓ చంద్రశేఖర్, జె ఈ మధుసూదన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**అనంతపురం రూరల్ మేజర్న్యూస్ :** నగరం లోని వన్ ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ క్లినిక్ సెంటర్ లో 18 సంవత్స రాలలోపు పిల్లలకు సిపి, ఉచిత ఫిజియోథెరపీ సేవలను సాక్ష్యం ఆధ్వ ర్యంలో డాక్టర్ నందిని అం దించారు. ఈ సేవలను రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జె. మల్లికార్జున, శ్రీ ప్రతాప్ రెడ్డి, సాక్ష్యం అధ్యక్షులు సుంకు వేణుగోపాల్, న్యాయవాది వారణాసి అరుణ్ చైతన్య తదితరులు ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు మానసిక, ప్రత్యేక పాఠశాల పిల్లలు తల్లిదండ్రులు .. ఈ క్లినిక్ లో ఉచిత ఫిజియోథెరపీ సేవలను.. పొంది సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫిజియోథెరపీ అవసరమైన వారు .. నగరంలోని చంద్ర హాస్పిటల్ ఈయనకు వైపు ఉన్న వన్ ఫిజియో.. ఫిజియోథెరపీ క్లినిక్ లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## అమరాపురంలో ఎల్వి ప్రసాద్ విజనరీ కంటి పరీక్షా కేంద్రం



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతువనం ముందర వీరకేత్తరాయప్ప భవనంలో ఎల్వి ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు కానుంది. మంగళవారం రోజు ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ అడ్మిన్ మేనేజర్స్ నిరంజన్, మురళి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలాపురం మండల కేంద్రంలో ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ నేతృత్వంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలియజేశారు. అంతేకాకుండా పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ చదివినటువంటి యువతీ యువకులు ఉంటే ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ సంస్థ లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు గునేహళ్లి గురుమూర్తి, ఆయకట్ట సంఘ అధ్యక్షుడు గురు సిద్ధప్ప, మాజీ సర్పంచ్ నిద్ర గట్ట శ్రీనివాస్, వీర కేతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర సాగునీటి పథకం

## కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత..



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలపరిధిలో... జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టు వరకు ఏర్పాటు చేస్తున్న పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే దుబ్బార్లపల్లి – పి.ఆర్.కొట్టాల గ్రామాల సమీపంలోని బుగ్గరాతి గుట్టలో కొలువైఉన్న ఆంజనేయస్వామి వారి పాదాన్ని, నాగులకట్టను మరియు నిరంతరం ప్రవహిస్తున్న నీటిని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ పరిశీలించారు.

## నూతన తహసిల్దార్కు సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మధునాయక్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు దుశ్యాలువలతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, భజన్ శ్రీ శంకర, కాచర్ల హరీష్, వడల చంద్రారెడ్డి, శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కాటేపల్లి నరేష్, గుమ్మయ గారి పల్లి సాయినాథ్ రెడ్డి, కళ్యాణ్, లక్ష్మీనరసు, షబ్బీర్, జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి షాప్ లీగ్ పోటీల నిర్వహణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి షాప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వారు ఆంధ్రప్రదేశ్లోని 26 జిల్లాలలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో గల క్రీడాకారులను గుర్తించి ఆరోగ్యకరమైన జీవన శైలని ప్రోత్సహిస్తూ క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇక్కడ బాక్సింగ్, చదరంగము, అథెటిక్స్, సైక్లింగ్, వాటర్ స్పోర్ట్స్, ఆర్చరీ, బాస్కెట్బాల్, ఈత, ఫుట్బాల్ తదితర క్రీడా విభాగాలపై శిక్షణ ఉంటుందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా సాయి క్రీడలు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. చెస్ పోటీలు ఈ నెల 17న, సైక్లింగ్ క్రీడలు 24న, నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు క్రీడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు క్రీడా వ్యాప్ ద్వారా మాత్రమే అందించబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9848187636 కు సంప్రదించాలన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం

**ఒకటిన్నర లక్ష నష్టం... ఆదుకోవాలని బాధితుడు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శివానగర్ లో గల తిక్క స్వామి కొట్టాల వద్ద కిషోర్ కుమార్ అనే యజమాని ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో దగ్ధము కాగా, ఒకటిన్నర లక్ష నష్టము వాటిలినట్లు బాధితుడు కిషోర్ కుమార్ తెలిపారు. వివరాలకు వెళితే మధ్యాహ్న సమయంలో కిషోర్ కుమార్ బయటకు వెళ్లగా, అనుకోకుండా ఇంట్లో ఓ గదిలో నుంచి పొగలు రావడంతో స్థానికులు అతనికి సమాచారాన్ని అందించారు. అనంతరం ఫైర్ ఆఫీసుకు సమాచారాన్ని అందించారు. అంత లోపలే ఇంట్లో ఉన్న బట్టలు పరుపులు, కొంత నగదు పూర్తిగా దగ్ధమైంది. తదుపరి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులో తెచ్చింది. ఇంటి వద్ద ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. సమాచారాన్ని అందుకున్న తాసిల్దార్ సురేష్ బాబు అక్కడికి చేరుకొని సమాచారాన్ని సేకరించి, అత్యవసరంగా నిత్యవసర సరుకులను వారు అందజేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపారు. బాధితుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ నాకు ఒకటిన్నర లక్ష రూపాయలు నష్టం వాటి లేదని కట్టు బట్టలతో తాను బయటికి రావడం జరిగిందని, నన్ను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా, బాలకృష్ణ, ధనుంజయ, విశ్వనాథ్, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ పై పీడీ యాక్ట్ నమోదు

- కడప సెంట్రల్ జైలుకు తరలింపు
-డి.ఎస్.పి శివనారాయణ స్వామి



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని పూల బజార్ కు చెందిన బాలమురళీకృష్ణ రౌడీ షీటర్ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడని, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అతనిపై పిడిఆక్ట్ నమోదు చేసి జిల్లా కలెక్టర్కు నివేదిక పంపగా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలమురళీకృష్ణ మీద యాక్ట్ నమోదు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు కదిరి డి.ఎస్.పి శివ నారాయణస్వామి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ముద్దాయి బాల మురళి నాపై 2020 నుంచి ఇప్పటివరకు కదిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎనిమిది కేసులు నమోదైనట్లు వివరించారు. 2024 ఏప్రిల్ నెలలో అతని సత్ప్రవర్తన నిమిత్తం కదిరి తాసిల్దార్ ఎదుట సంవత్సర కాలానికి లక్ష రూపాయలకు బైండోవర్ చేపించడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో ముద్దాయి కదిరి పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్ ఓపెన్ చేసి అతనిపై నిఘా ఉంచినట్లు డీఎస్పీ తెలిపారు. గతంలో పట్టణంలో తీవ్ర నేరాలకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న షేక్ అబూ బకర్, కౌలేపల్లి అంజాద్ ఖాన్ లపై పిడి యాక్ట్ మీద జైలుకు పంపినట్లు డిఎస్పి తెలిపారు. కదిరి పోలీస్ డివిజన్ పరిధిలో అలవాటుగా తీవ్రమైన నేరాలకు పాల్పడే వారిని ఇప్పటికే పోలీసులు గుర్తించివారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయడం జరిగిందన్నారు. వారిపై కూడా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిటి నివేదికను కలెక్టర్కు పంపడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి, ఎస్సై బాబ్జాన్ పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ట్రస్టు ద్వారా గర్భవతులకు పౌష్టికాహారం



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం గర్భవతులకు పౌష్టికాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలుపుల మండల ఈఓఆర్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ నిర్వాహకులు మన్సూర్ చిన్నతనం లోనే స్వచ్ఛంద సేవా సంస్థ ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు సహాయం చేయడం, అలాగే చాలాదూర ప్రాంతాల నుంచి వైద్య పరీక్షల నిమిత్తం వైద్యశాలకు వస్తున్న గర్భవతులకు పౌష్టికాహారం పెట్టడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. అలాగే ట్రస్ట్ తరపున ముఖ్య అతిథికి శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని అందించడం జరిగింది. గర్భవతులకు, ఆశా వర్కర్లకు, వైద్య సిబ్బందికి 100 కి భోజన సదుపాయం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎద్దుల రాముడు, హోమియోపతి డాక్టర్ లక్ష్మీ నరసయ్య, ఈదులకుంట్లపల్లి పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, మల్లోత్రా తదితరులు పాల్గొన్నారు.

## కొండకు నిప్పు..

# అరటి తోట దగ్ధం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదంలో ప్రభాకర్ రెడ్డి అనే రైతుకు చెందిన అరటి తోట దగ్ధమైంది. రైతు ప్రభాకర్ రెడ్డి మరో రైతుతో కౌలుకు తీసుకొని 3.50 ఎకరాలలో అరటి పంట సాగు చేశాడు తోట సమీపంలో ఉన్న కొండకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అగ్ని కీలలు పంటకు వ్యాపించి దగ్ధమైందని ఈ ప్రమాదం వల్ల దాదాపు 5 లక్షల రూపాయల మేర నష్టం కలిగినట్లు రైతు. వాపోయాడు.

## భక్తుల సౌకర్యార్థం

# శాశ్వత వసతులు

-ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ,ఆదేశాల మేరకు వీరనారాయణ స్వామి పరుషమానులలో భక్తుల సౌకర్యార్థం మండల అభివృద్ధి నిధుల నుంచి లక్షలాది రూపాయలు వెచ్చించి శాశ్వత సౌకర్యాలు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. ప్రతి ఏటా మండల పరిధిలోని సంకేపల్లి సమీపాన గల పరుష పరుష మానులలో వీరనారాయణ స్వామి జాతరకు స్థానికులతో పాటు దూరప్రాంతాల నుంచి వేలాది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. శివరాత్రి పర్వదినం మరుసటి రోజు స్థానిక పరుషమానులలో కొలువైన వీరనారాయణస్వామిని దర్శించు కొనడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం యుద్ధ ప్రాతిపదికన తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాటు, రక్షణ నిమిత్తం నిఘా కెమెరాలు ఏర్పాటు, రాకపోకలు కోసం రహదారి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రశాంతంగా జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పర్వ దినాలలో స్వామి కొలువైన కుటీరం చుట్టుప్రక్కల గతంలో ఖాళీ జాగాలో మట్టి ఉండేది. స్వామి వారి దర్శన సమయంలో భక్తులు తాకిడికి దుమ్ము, ధూళి, లేచి భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారిని, ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం సందర్భంగా ప్రజలు భక్తులు తీవ్ర ఇబ్బం దులకు గురయ్యే వారన్నారు. వాటిని నివారించడానికి స్వామివారి కొలువయ్యే కుటు వీరం చుట్టుపక్కల పెద్ద ఎత్తున సిమెంట్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా దుమ్ము, ధూళీ లేచే అవకాశం ఉండదని భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. స్వామివారిని దర్శించుకుని భక్తులు వంటలు చేసుకోవడానికి శాశ్వత చెట్ల ఏర్పాటు చేశామని, ప్రదక్షిణ సమయంలో ప్రమాదాలు జరగకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా, కట్టుదిట్టమైన రక్షణాచార్యలు తీసుకుందామని, అలాగే గతంలో స్వామి కొలువయ్యే గద్య కు సమీపాన దుకాణాలను ఏర్పాటు చేయడం వలన కొనుగోలు దారులు , వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని వాటి నివారణ కోసం దుకాణాలను సమీప ప్రాంతానికి తరలించడం జరిగిందన్నారు, తద్వారా ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా స్వామి వారిని భక్తి శ్రద్ధలతో ప్రదర్శనలు చేసుకొని అవకాశం భక్తులకు లభించింది అన్నారు. వీటితోపాటు పరుష మానవులలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి సర్పంచ్ గోపాల్, నారాయణ స్వామి, పురుషోత్తమ నాయుడు, ఆది తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదుపై అవగాహన కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మార్పూరివాండ్లపల్లిలో మంగళవారం పంట నమోదు, రైతు రిజిస్ట్రేషన్పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో భారతి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఏపీ ఎఫ్ఆర్ యాప్ లో నమోదు చేసుకు న్న రైతులకుమాత్రమే పీఎం కిసాన్ సహా వివిధ ప్రభుత్వ సబ్సిడీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు తమ వ్యవసాయ సిబ్బంది వద్ద నమోదు చేసుకొని 11 అంకెల రైతు ఐడీ పొందాలని సూచించారు. అలాగే రైతులు యాప్లో తమ ఆధార్ సంఖ్య తో స్వయంగా నమోదు చేసుకొని పంట నమోదు చేసుకునే సౌకర్యం ఉందని వివరించారు. ఈ యాప్ ద్వారా పంటల వివరాలు, సబ్సిడీలు, పథకాల సమాచారం సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు.అనంతరం గ్రామంలో సాగుచేస్తున్న వేరుశనగ పంటలను పరిశీలించిన అధికారులు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. సరైన దశలో మందుల వినియోగం, పొలాల పర్యవేక్షణ పై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## పలు కాలనీలలో

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

వార్డు పర్యటనలో చైర్మన్ రమేష్ కుమార్



హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:- హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో కొల్లకుంట, అబ్దుల్ కలాం ఇందిరమ్మ కాలనీ నందు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ వార్డు పర్యటన చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని, వార్డుల్లో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల విడుదల అయిన 92.50 కోట్ల రూపాయల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున, మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, టీడీపీ నాయకులు ఎల్లప్ప, రామాంజి, నాగభూషణ్, రాఘవేంద్ర, అనిల్, సురేష్, రవి, జనసేన నాయకులు శేఖర్, శ్రీనివాసులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆర్థికాభివృద్ధికి సహకరించండి

- మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కమిషనర్ పగడాల జగన్నాథ్



మడకశిర, మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలో ఉన్న ఆస్తి, నీటి పన్నులు వసూలు చేయుటకు ప్రతి కౌన్సిలర్ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో ఉన్ననగర పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ అధికారులు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అనంతరం చైర్మన్ నరసింహారాజు మాట్లాడుతూ, పన్నుల వసూలు చేయడంలో మున్సిపల్ అధికారులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని దానివల్ల పట్టణ అభివృద్ధి కొరకు నిధుల కొరత వల్ల ఆటంకం కలుగుతుందన్నారు. కావున నగర పంచాయతీ పరిధిలో పన్నులు వసూలు చేయడంలో కౌన్సిలర్లు అందరూ అధికారులకు పూర్తి సహకారం అందించాలన్నారు. అనంతర మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి నుండి పన్నులు వసూళ్ల కొరకు ప్రతిరోజు అనేక ఒత్తిళ్ల ఎదుర్కొంటున్నామనీ కాన పట్టణ ప్రజలు అందరూ పన్నులు చెల్లించాలని, అందుకు కౌన్సిలర్ల సహకారం కూడా ఉండాలన్నారు.. ఈ సమావేశంలో 2026 - 2027 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను వారు ఏకగ్రీవంగా అంగీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, మున్సిపల్ కౌన్సిలర్స్ కోఆప్షన్ నెంబర్స్, అసిస్టెంట్ ఇంజనీర్ మురళి, టీపీవో సునీల్ రాజ్, ఆర్ ఐ మజీద్ మరియు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఘర్షణ ఒకరికి తీవ్ర గాయాలు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల కేంద్రంలో ఆరుబయలు ప్రదేశంలో ఇద్దరు వ్యక్తులు మద్య ఘర్షణ చోటు చేసుకోవడంతో యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన కుళ్లాయప్ప అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి తెలిసిన వివరాల మేరకు ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కలిసి మండల కేంద్రానికి చేరుకొని మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేసిఅరు బయలు ప్రదేశానికి వెళ్లి మద్యం సేవించే క్రమంలో వారి ఇరువురి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ చోటు చేసుకోవడంతో కుళ్లాయప్ప అనే వ్యక్తిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు ఇతన్ని చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు

# ఆకతాయిల ఆగడాలు.. కాలిపోతున్న పచ్చని అడవులు

- పర్యావరణానికి ముప్పుగా మారుతున్న వైనం
- పట్టించుకోని అటవీశాఖ అధికారులు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** ఆకతాయిల వల్ల మండలంలోని పచ్చని అడవులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. నల్లమాడ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లమ్మ కొండ అగ్నికి ఆహుతి హు కావడం జరిగింది. వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న అడవి నల్లమాడ నుంచి బుక్కపట్నం మండల పరిధి వరకు విస్తరించి ఉంది. మల్లమ్మ కొండ అటవీ ప్రాంతంలో వన సంపద, జీవరాసులకు కొదవలేదు. ఈ ప్రాంతంలో ఎన్నో ఔషధ మూలికల ఉన్నాయి. దీంతో పాటు అడవి ప్రాంతంలో మూగజీవాలు అగ్నిజ్వాలలు ప్రబలిన సమయంలో వాటి అరణ్య రోదన వర్ణనాతీతం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు పెట్టి వన సంపద సంరక్షణ కోసం చేపడుతున్న పథకాలు ఇలా ఆహుతికి నిదర్శనంగా కనపడుతున్నాయి. డిసెంబర్ నెల నుంచి ఎండి పోయిన గడ్డికి ఆకతాయిలు నిప్పుపెట్టడం తో ఈ దుర్భర పరిస్థితి నెలకొంటోందని స్థానికులు, మేధావుల అభిప్రా యంగాఉంది. అటవీశాఖ అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పించలేక పోవడం కూడా ఒక కారణం. ఏది ఏమైనా వన సంపద ఏకకాలంలో ఇలా అహుతి అవ్వడం వ్యవస్థల నిర్లక్ష్యానికి ఉదాహరణగా ప్రతిబింబిస్తోంది. గతంలో ముందస్తుగా కొండల చుట్టూ, నిలువుగా అగ్ని కీలకలు వ్యాపించకుండా గట్లు తవ్వి చర్యలు చేపట్టే కార్యక్రమం చేపట్టడం జరిగేది. ప్రస్తుతం అడవులను ఆద మర్చి నిర్లక్ష్య వైఖరితో ప్రభుత్వాలు, అధికారులు వ్యవహరించడంతో పరిస్థితి ఇలా దాపురించిందని పలువురు ఆవేదన వ్యక్తం చేసున్నారు. గత వారం రోజులుగా మల్లమ్మ కొండ పరి సర ప్రాంతాలలో ఏదో ఒక ప్రాంతంలో అడవి అగ్నికి దహనం అవుతూనే ఉంది.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి అగ్నికీలల ఆహుతి నుంచి అడవులను సంరక్షించి పర్యావరణ పరిరక్షణ కొరకు దోహదపడాలని పర్యావరణ పరిరక్షకులు డిమాండ్ చేస్తున్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకలకు

## పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్





**గుత్తి, మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సెవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గుత్తి మండలం సేవాగఢ్ లోని సేవాలాల్ మహరాజ్ ఆలయం పక్కనున్న సమావేశ హాల్ లో ఈ నెల 13, 14, 15వ తేదీలలో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు పక్కాగా ఉండాలని, ఎంట్రీ మరియు ఎగ్జిట్ జాగ్రత్తగా చూసుకోవాలని, ఆర్డీఓ, డిఎస్పీ సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. శానిటేషన్ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని, ఇబ్బంది లేకుండా శానిటేషన్ చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రస్ట్ వారితో సమన్వయం చేసుకుని తాగునీరు అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకుని మానిటర్ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ జగదాంబ మాత దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు కేశవనాయక్, అశ్వత్థనాయక్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డీఎల్డిఓ విజయలక్ష్మి, చెర్లోపల్లి సర్పంచ్ వెంకటేష్, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాగుత్తి సిఐ రామారావు, యంపిడిఓ ప్రభాకార్, ఎక్సైజ్ ఎస్ఐ పి గోపాల్, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్ మరియు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిన ఫ్రాన్స్‌పరిశోధకులు



**ధర్మవరంరూరల్, మేజర్ న్యూస్ :** దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ లోని విజయ్ కుమార్, ఈవీఎస్, సీటీ అండ్ఐఓ డీపీఎం లక్ష్మానాయక్, సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు, పద్ధతులపై అధ్యయనం చేయడానికి ఫ్రాన్స్ దేశం నుంచి అంతర్జాతీయ పరిశోధక బృందం మంగళవారం ధర్మవరం మండలంలోని వసంతపురం గ్రామంలో పర్యటించారు. మండలంలోని చిగిచెర్ల క్లస్టర్ యూనిట్ పరిధిలోని వసంతపురం గ్రామంలో రైతు సునీతమ్మ, వెంకటరమణారెడ్డి దంపతులు ప్రకృతివ్యవసాయంతో సాగుచేసిన అరటిపంటను, వెజిటేబుల్ మోడల్ గ్రౌండ్ నట్, ఏగ్రేడ్ ఏటీఎం మోడల్ ను ఫ్రాన్స్ దేశానికి చెందిన పరిశోధక బృందం డాక్టర్ బ్రూనోడోరియన్, క్యారీలేపాల్ట్ పీహెచ్ఏ పరిశోధకురాలు పంటలను పరిశీలించి సాగుచేసిన రైతులతో ఏయే పద్ధతుల ద్వారా సాగుచేశారని, ఘన, ద్రవజీవామృతం చేసేవిధానం, ప్రకృతివ్యవసాయం ద్వారా చేసిన సాగువివరాలు, పెట్టుబడులు, దిగుబడులపై సెమీడైరెక్టివ్ ద్వారా ఇంటర్వ్యూలను నిర్వహించారు. అదేవిధంగా హరికృష్ణ అనే రైతు కెమికల్స్ సాగుచేసిన అరటిపొలాన్ని పరిశీలించారు. అదేవిదంగా కెమికల్ తో సాగుచేసిన అరటిపంటకు సంబందించి పంటసాగువివరాలు, పేట్టుబడులు, ధరలు ఎలా ఉన్నాయని ఆ రైతుతో ఇంటర్వ్యూ చేశారు. ప్రకృతివ్యవసాయం, రసాయనాలతో చేసిన వ్యవసాయం పద్ధతులను వేర్వేరుగా రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రకృతివ్యవసాయంతోనే సాగుచేసిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగానంద రెడ్డి ఎఫ్ ఎం టి లు ఆదినారాయణ ఉగ్ర నరసింహులు డివిజన్ ఇంచార్జ్ గంగమ్మ ఎన్ ఎఫ్ ఐ వినీత కీర్తన ఎల్ త్రీ లు ఓబులేసు పకీరప్ప నాగరత్నమ్మ మమతా గౌతమి అనితమ్మ ఝాన్సీరాణి ఆదినారాయణ కృష్ణవేణి శ్రీనివాసులు అరవిందు పాల్గొన్నారు

# కదిరి జట్టుపై తాడిపత్రి జట్టు విజయం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అనంతపురం లోని ఆర్.డి.టి స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి అండర్ -12 శ్రీనివాసులు మెమోరియల్ టోర్నమెంట్ లో కదిరి జట్టుపై తాడిపత్రి జట్టు మంగళవారం విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తాడిపత్రి జట్టు నిర్నిత 25 ఓవర్లలో 183 పరుగులు సాధించి ఒక వికెట్ కోల్పోవడం జరిగింది. జట్టులోని ఓపెనర్ హన్సిక రెడ్డి 86 పరుగులు కార్తీక్ 55 పరుగులు సాధించారు. కదిరి జట్టుని 127 పరుగులు తో కట్టడి చేసి నారు. తాడిపత్రి జట్టులోనే హర్షిత్ కన్నా 5 ఓర్లు వేసి మూడు వికెట్ల సాధించాడు. అలాగే హఫీజ్ రెండు వికెట్లు సాధించాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన వారిని కోచ్ భార్గవ్ తాడిపత్రి క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ సాదిక్ వలి, ఓంకారం క్రికెట్ అకాడమీ పురుషోత్తం, స్పొర్టెట్ క్రికెట్ అకాడమీ రమేష్, కిడ్స్ కేవ్ అకాడమీ కోచ్ పవన్ సరస్వతి స్కూల్ పిఏటి రమణ, సీనియర్ క్రీడాకారులు అభినందించినాడు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వక్ఫ్ బోర్డు భూముల సేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలి

## వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైపుల్లా బేగ్



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్..** వక్ఫ్ బోర్డు కార్యాలయం ద్వారా జారీ చేసిన భూసేకరణ నోటిఫికేషన్ అభ్యంతరకరంగా ఉందని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైపుల్లా బేగ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు చెందిన భూములతోపాటు గుంటూరులోని అంజుమన్ సొసైటికీ చెందిన 71.57 ఎకరాల భూమిని ప్రవేట్ వ్యక్తులకు కట్టబెతెందుకు ప్రయత్నం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైపుల్లా బేగ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్న భూములు మత, ధార్మిక,విద్యా ప్రయోజనాల కోసం శాశ్వతంగా కేటాయించబడిన వక్ఫ్ భూములని పేర్కొన్నారు. ఆయా భూముల నుండి వచ్చే ఆదాయం రాష్ట్రవ్యాప్తంగా పేద మరియు నిరుపేద విద్యార్థుల ప్రయోజనం కోసం, మసీదులు, పాఠశాలల నిర్వహణతోపాటు పలు సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించబడుతోందని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తిని బదిలీ చేయడానికి వీలు లేదని, 1995 వక్ఫ్ చట్టం ప్రకారం, అటువంటి ఆస్తిని చట్టానికి కట్టుబడి రాష్ట్ర వక్ఫ్ బోర్డుతో తగిన సంప్రదింపులు జరిపి, వారి సమ్మతి పొందిన తర్వాతనే ఇతర ప్రయోజనం కోసం బదిలీ చేయడానికి, సేకరించడానికి లేదా మళ్లించడానికి వీలు లేదన్నారు. వక్ఫ్ భూములను కోల్పోవడం ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయంపై, మతపరమైన కార్యకలాపాలకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు ఇప్పటికైనా వక్ఫ్ భూములకు సంబంధించిన భూసేకరణ చర్యలను నిలిపివేయాలని, అంజుమన్ సొసైటీ ప్రతినిధులకు వ్యక్తిగత విచారణకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేయర్ వసీం , రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి కాగజ్ ఘర్ రిజవ్వాన్ , రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి వేముల నదీమ్ , రహంతుల్లా , రాష్ట్ర కార్యదర్శి గౌస్ బేగ్ ,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఫయాజ్ , కార్పొరేటర్లు అబుసలహా , ఇషాక్ , షంషుద్దీన్ , మైనార్టీ నగర అధ్యక్షులు మన్సూర్ ,బాకె హబీబుల్లా , షేక్ జావీద్ , ఖాజా పీరా , షరీఫ్ ఖాన్ , రియాజ్ ,ఖాదర్ బాషా , మహబూబ్ బాషా , అసిఫ్ ,ఖమ్మర్ తాజ్ , రఫీ ,షాహీ ,ఇషాక్ ,షబ్బీర్ ,అబ్బాస్ ,ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు .

# తోలుబొమ్మలాట కళాకారుల సమస్యలను పరిష్కరించండి

- ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు కళాకారుల వినతి
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని శ్రీరామ్ హామీ



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ :** తోలుబొమ్మలాటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న తమ సమస్యలను పరిష్కరం చాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కళాకారులు విన్నవించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో తోలుబొమ్మలాట కళాకారులు టిడిపి నాయకులతో కలిసి పరిటాల శ్రీరామ్ ను కలిశారు. కందేగంగాధర్, సిండే శ్రీనివాసులు, కందే రామాంజినేయులు, తులసీరావులు టీడీపీ నాయకులు ,చీమల రామాంజి, చీమల సూరితో పాటు శ్రీరామ్ ను కలిసి సమస్యలను వివరించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోలు బొమ్మలాట కళాకారులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా తోలుబొమ్మలాట కళకు గుర్తింపు ఉందని.. ఆ కళను నమ్ముకొని అనేక మంది జీవిస్తున్నారన్నారు. అయితే కళాకారుల కుటుంబాలవారు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తోలుబొమ్మలాట వాళ్లకు గతంలో కులం గుర్తింపు లేక ఏ విధమైన జాబితాలో లేక కుల ధ్రువీకరణ పత్రాలు లేక అనేక సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. 2008సం నుండి 16సం వత్సరాల పాటు నిర్విరామంగా కృషిచేశామని 2023 మే 20వతేదీన గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబరు 08 సీరియల్ నెంబర్ 25గా పరిగణిస్తూ తోలుబొమ్మలాట కళాకారులకు బీసీ(బి) గా గుర్తిస్తూ వెనుకబడిన జాబితాలోకి చేర్చిందన్నారు. అయితే తెలంగాణ తోలుబొమ్మలాట కళాకారులకు 2020 లో బీసీ(ఏ)గా జాబితాలో చేర్చిందన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటి రాష్ట్ర బీసీకమిషన్ చైర్మన్ అంబటి శంకరనారాయణకు తెలియజేశామన్నారు. మన రాష్ట్రంలో కూడా తోలుబొమ్మలాట కళాకారులను తెలంగాణలో మాదిరిగా బీసీ(బి) జాబితాలో ఉన్న మమ్మల్ని బీసీ(ఏ)లోకి మార్చేవిధంగా చూడాలన్నారు. సంచార జాతులలో భాగమైన మమ్మల్ని మోస్ట్ బ్యాక్వర్డ్ క్యాస్ట్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని పరిటాల శ్రీరామ్ ను కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానాల్లో ఉచితంగా కళాకారులకు కళా ప్రదర్శనలు ప్రదర్శించే అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిటాల శ్రీరామ ను కోరారు. అదేవిధంగా తోలుబొమ్మలాట కళాకారులకు రూ.10వేలు పింఛన్ ఇప్పించి అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు కూడా ఇప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కళాకారులు కోరారు. దీనిపై పరిటాల శ్రీరామ్ స్పందిస్తూ కచ్చితంగా తోలుబొమ్మల కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కళ ద్వారా ఇప్పటికే జాతీయ స్థాయిలో ధర్మవరం కు గుర్తింపు వచ్చింది అన్నారు. తోలుబొమ్మలాట అన్నది అంతరించిపోకుండా కళాకారులు చేస్తున్న కృషి ఎనలేనిదని వారికి ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# పరిటాల వారి కొబ్బరి తోటలో భారీ దిగుబడులు

**పరిటాల రవి హయాంలో మూడు రకాల కొబ్బరి తోటలు సాగు**
**అప్పట్లోనే కొబ్బరి సాగుకు అవార్డులు సాధించిన పరిటాల రవి**
**మరోసారి భారీ దిగుబడులపై పరిటాల సునీత సంతోషం**



**రామగిరి మేజర్ న్యూస్** మండలం వెంకటాపురంలోని పరిటాల వ్యవసాయ క్షేత్రంలో సాగుచేసిన కొబ్బరి తోటల నుంచి భారీ దిగుబడి వచ్చిందని ఎమ్మెల్యే పరిటాల సునీత సంతోషం వ్యక్తం చేశారు. తన నివాసంలో కొబ్బరికాయలను చూపిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిటాల రవి హయాంలో తమ వ్యవసాయ క్షేత్రంలో మూడు రకాల కొబ్బరి పంటను సాగు చేశారని... అప్పట్లో మంచి దిగుబడులు రావడంతో అవార్డులు కూడా వచ్చాయని అన్నారు. ఇప్పుడు తాజాగా మరోసారి కొబ్బరి తోటల నుంచి భారీ దిగుబడి వచ్చిందని ఆమె అన్నారు. మొదటి నుంచి తమ కుటుంబానికి వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని.. ఇలా పంటల నుంచి నాణ్యమైన దిగుబడులు రావడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

# గోమాంస విక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోమాంస విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ మధుసూదన్ నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సేవా సమితి కమిటీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ సురేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తూ పట్టణంలో సంత మార్కెట్ లో జరుగుతున్న గోవుల మాంసం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ స్థలాన్ని ఖాళీ చేయించాలని వారు కోరారు. ప్రతి సోమవారం వారంతపు సంత జరుతుందని ప్రజలకు విక్రయ అంగళ్ళు వద్ద ఇబ్బందిగా మారిందని వారు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# గోరంట్లలో వీధి దీపాల కోసం వినతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల ఒకటో వార్డు ఎస్సీ కాలనీ నుంచి గంపల రామకృష్ణారెడ్డి కాంపౌండ్ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈవో సాయి సంజయ్ కు వినతిపత్రం అందజేశారు. ఐదో బ్లాక్ ప్రతినిధులు శ్రీధర్, కేశవ మాట్లాడుతూ కాలనీలో పలు రోజులుగా లైట్లు వెలగడం లేదని తెలిపారు. రాత్రి సమయాల్లో ప్రయాణించేందుకు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. చీకటి సమస్యను తొలగించి వెంటనే వీధి దీపాలు వేయాలని కోరారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం..

**ఊరి బడిని కాపాడుకుందాం**
**పోస్టర్ విడుదల చేసిన యూనియన్ నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గోరంట్ల మండలంలో జిల్లా కార్యదర్శి మురళి జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ కృష్ణప్ప ఆధ్వర్యంలో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగింది. మండలంలోని ఏం అర సి ఆవరణం, పట్టణంలోని బాలుర బాలికల ఉన్నత పాఠశాల మల్లాపల్లి పాలసముద్రం మండలపల్లి బూదిలి పులేరు ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య జిల్లా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ సామాజిక స్పృహతో సమాజ అభివృద్ధి కాంక్షిస్తున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పనిచేస్తుందని, బడి అంటే ఉపాధ్యాయులు, విద్యార్థి, నాలుగు గోడలు, సిలబస్, పరీక్షలు, ర్యాంకులు మాత్రమే కాదు, ఈ బడి చుట్టూ సమాజం ఉంది. భవిష్యత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు తీర్చగలిగిన వనరులుగా మారాలి అనేది విద్య యొక్క లక్ష్యం. ఆ లక్ష్య సాధన మన చేతుల్లోనే ఉంది. కాబట్టి అటువంటి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యతని, భావిభారత పౌరులను సమాజం పట్ల బాధ్యతగా, కుటుంబం పట్ల గౌరవంగా, తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే పౌరుడుగా తయారు చేయటం మన బాధ్యతగా భావించి పని చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2026 - 27 నూతన అకాడమిక్ సంవత్సరం జూన్ ప్రారంభం కాబోతుంది. బడి ఈడు కలిగిన పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే దానికోసం ఉపాధ్యాయులుగా మనం ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలి. ఒకప్పుడు ప్రభుత్వ బడి నీతి, నిజాయితీగా కులమత బేధం లేకుండా అందరం కలిసి ఉండే సమానత్వ భావం నేర్పించింది. మన భవిష్యత్తుకు భరోసా నిస్తూ మనకి ఆర్థిక శక్తి నిచ్చింది. మన బిడ్డల్ని తీర్చి దిద్దుకునే అవకాశం ఇచ్చింది. ఇప్పుడు అలాంటి బడి బలహీనం కాకుండా బలవతం చేద్దామన్నారు. ప్రభుత్వ బడిలో ఉన్న సదుపాయాలని పిల్లల తల్లిదండ్రులకు చెప్పి, వారిలో ప్రభుత్వ బడిపై నమ్మకాన్ని కలిగించాలి. మీ బిడ్డలను భావిభారత పౌరులుగా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన మనుషులుగా తీర్చిదిద్దుతామనే ఒక భరోసా, నమ్మకాన్ని సమాజానికి కల్పించే పని చేద్దామని చెప్పారు. అందుకోసమే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాంద్ బాషా, ప్రధాన కార్యదర్శి నగేష్, మండల గౌరవ అధ్యక్షులు కృష్ణప్రసాద్, కోశాధికారి బి రామకృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, ఆంజనేయులు, రామాంజనేయులు, కిష్టప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన పరిటాల నివాసం

**వెంకటాపురంలోని. నివాసంలో శివమాల దారులతో పూజా కార్యక్రమం**
**పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు**



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల నివాసం మంగళవారం శివ నామస్మరణతో మారుమ్రోగింది. సోమవారం రాత్రి ఎమ్మెల్యే పరిటాల సునీత నివాసంలో శివ మాలదారులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు పరిటాల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. శివ మాలదారులు ఆ పరమశివున్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. పవిత్రమైన మాఘమాసంలో తమ ఇంట శివ పూజ జరగడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.

# పెండింగ్ బకాయిలు త్వరగా విడుదల చేయండి

- ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం నుండి త్వరగా విడుదల అయ్యేలా చూడాలని ప్రైవేటు డిగ్రీ కళాశాల సంఘం వారు మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24, 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు సంబంధించి కేవలం 1 1/2 టర్మ్ ఫీజును మాత్రమే విడుదల కావటం జరిగిందని, గత 18 నెలలుగా రియంబర్స్మెంట్ రాకపోయినా ప్రభుత్వ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సహకారాన్ని అందించటం జరిగిందన్నారు. ప్రభుత్వం ఫీజులను కళాశాలల ఖాతాలకే జమ చేస్తామని చెప్పినందున విద్యార్థుల నుండి తాము వసూలు చేయటం లేదని, అప్పులు చేసి అధ్యాపకులకు జీతాలు చెల్లించామని తెలిపారు. ఇప్పుడు అప్పులు కూడా ముట్టని స్థితి ఉందని, కావున వీలైనంత త్వరగా బకాయిలను విడుదల చేసి విద్యా వ్యవస్థను కాపాడాలని వారు కోరారు. హరీష్ బాబు మాట్లాడుతూ తప్పకుండా మంత్రి కి మీ విషయం చెప్పి, మీకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, పద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, శ్రీ సాయి కళాశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్, శ్రీనివాస కళాశాల ప్రిన్సిపాల్ ముసలిరెడ్డి, సత్యకృప కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున పాల్గొన్నారు.

# మారెమ్మ విగ్రహ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మంగళవారం ఉదయం రామగిరి మండలంలోని నసనకోట పంచాయతీ కొత్తగేరి (ఏగువపల్లి) గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం నుంచి జరగనున్న శ్రీ మారెమ్మదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు..ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కల్యం సురేష్ జన్మదిన వేడుకలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** తన పుట్టిన రోజు సందర్భంగా మిత్రులతో కలిసి శ్రీశైలం వెళ్లి మల్లికార్జున స్వామి ని దర్శించుకుని, తిరుగు ప్రయాణంలో మంగళవారం సాయంత్రం కర్నూలు వద్ద హైవే రోడ్డు పక్కన కేక్ కట్ చేసినట్లు కల్యం సురేష్ తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాళ్ మండలం కల్యం గ్రామానికి చెందిన కాదలూరు ఎంపీటీసీ అనిత భర్త (కల్యం సురేష్ గా పిలువబడే) ఊరుముందర సురేష్ తన బర్త్ డే వేడుకలను మిత్రుడు బోర్వెల్ నాగిరెడ్డి మరికొంతమంది మిత్రులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గానికి చెందిన బందుమిత్రులు, శ్రేయోభిలాషులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.




## బాధిత చిన్నారికి ఆర్థిక చేయూత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు తమ ఉదారత చాటుకున్నారు. మంగళవారం కండరాల బలహీనత వ్యాధితో బాధపడుతున్న పదేళ్ల చిన్నారి పునర్వికకు రూ.7000లు ఆర్థిక చేయూత అందించి తమ వంతు మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన సురేష్ కుమార్, పుష్పావతి దంపతులకు కలిగిన సంతానం పునర్విక. పది నెలల వయసులోనే చిన్నారి స్పైనల్ మస్కులర్ ఆట్రోఫీ అనే (కండరాల బలహీనత) వ్యాధితో బాధపడుతోంది. వ్యాధి నుంచి చిన్నారిని రక్షించుకునేందుకు పేదరికం పునర్విక తల్లిదండ్రులకు శాపంగా మారింది. సాంఘిక మాధ్యమాల ద్వారా వారు ఆర్థిక సాయం కోరడంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు స్పందించారు. మానవత దృక్పథంతో రూ.7000ల నగదు పోగుచేసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెందిన బ్యాంకు ఖాతాకు ఫోన్ పే ద్వారా జమ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. వెంకటరాముడు, ఎం. పరమేష్ వితరణ పట్ల వారిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పిఆర్సి కమిషన్ వేయండి..

### ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ద్వారా యుటిఎఫ్ వినతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ముఖ్యమంత్రి కి పి ఆర్ సి కమిషన్ వేయాలని.. ఇంటీరియర్ ప్రకటించాలని తదితర డిమాండ్లపై యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్.వి. వి రమణయ్య, బసవరాజుల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ మర్తాడు,కోటంక పాఠశాలల నుంచి పోస్ట్ కార్డులు ముఖ్యమంత్రి కి పంపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్ వి వి రమణయ్య మాట్లాడుతూ.. 2023 జులై నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు పే రివిజన్ జరగాలని దానికి పిఆర్సి కమిషనర్ ని వేయాలని ముఖ్యమంత్రి ని కోరారు. ఇప్పటికే దాదాపుగా మూడు సంవత్సరాలు పిఆర్సి లేక సీనియర్ ఉద్యోగ, ఉపాధ్యాయులు నష్టపోయారని, కావున కమిషన్ వేసి నివేదిక వచ్చేంతవరకు 29 శాతం ఇంటిరియమ్ రిలీఫ్ ఇవ్వాలని,ఆర్థిక బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, తదితర డిమాండ్స్ తో పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ బడ్జెట్ లోనే అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ కేటాయించాలని ముఖ్య మంత్రి ని కోరారు. కార్యక్రమంలో రమణయ్య, బసవరాజు, శ్రీనివాస్ బాబు, దేవదానం, ముక్తియార్, కృష్ణవేణి, అమర్నాథ్,గీతాంజలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల వాహనాలపై దృష్టి సారించండి

**అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 10:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రైవేట్ పాఠశాల పనితీరు గురించి ఎంపీటీసీ కంచప్ప వివరణ ఈ విధంగా పరిమితికి నుంచి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను బస్సుల్లో పరిమితికి మించి ఎక్కించడం లైసెన్స్ లేని బండ్లను తిప్పడం విద్యార్థినులకు ప్రత్యేకంగా టాయిలెట్ విద్యార్థులకు ప్రత్యేకంగా టాయిలెట్ మహిళా ఉద్యోగులకు ప్రత్యేక టాయిలెట్ పురుష ఉపాధ్యాయుల ఉద్యోగులకు ప్రత్యేక టాయిలెట్ నిర్వహణ పై ప్రశ్న అడగగా ఎంఈఓ పి ఎన్ సత్యనారాయణ విద్యాశాఖ పై వివరిస్తూ ముస్తాబు కార్యక్రమం, పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల కార్యక్రమం వివరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో మరుగుదొడ్లు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నట్లు అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలబస్సులు పరిమితికి మించి విద్యార్థులను తీసుకొని వస్తున్నారని అదే విధంగా కొందరు ఎలాంటి పర్మిట్ లేని వాహనాల్లో విద్యార్థులను వివిధ గ్రామాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు పిలుచుకొని వస్తున్నారని దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం లేకుండా నాసిరకంగా విద్యార్థులకు భోజనాన్ని ఏజెన్సీ విద్యార్థులకు అందిస్తున్నట్లు తక్షణం పర్యవేక్షణ చేయాలని సభ్యులు కోరారు.మండలంలో నాడు నేడు పథకం అమలు కాకపోవడం ద్వారా నిధులు దుర్వినియోగముతున్నట్లు దృష్టి సారించాలని వివరించారు. పాఠశాలకు వెళ్లి పరిశీలించిప్రవేట్ పాఠశాలలబస్సులపై రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. వైద్య శాఖ పై డాక్టర్ అంబరీష్ బాబు, డాక్టర్ భార్గవ్ లు వివరించారు. అయితే అమరాపురం



పిహెచ్ సి లో వైద్యాధికారి సక్రమంగా ఉండటం లేదని సభ్యులు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఉపాధి హామీపై ఏపీఓ శివన్న, ఆర్డబ్ల్యూఎస్ పై మనోహర్ సంబంధిత శాఖల ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా సర్పంచులు గోవిందప్ప, సదానంద గౌడ్, ఈరన్న లు మాట్లాడుతూ తాము చేసిన పనులకు బిల్లులు ఇప్పించాలని, ముఖ్యంగా తమ పదవి కాలం త్వరలో ముగుస్తున్నందున అప్పులు చేసి పనులు చేశామని అధికారులు తమకు న్యాయం చేయాలని విన్నవించారు. గ్రామపంచాయతీలో డబ్బులు ఉన్నా కూడా తమకు గ్రామపంచాయతీ అధికారులు సహకరించడం లేదని చేసిన పనులకు రికార్డులు చేసి న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ఎంపీపీ సర్పంచులకు న్యాయం చేయాలని కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు ఇప్పటివరకు ఇచ్చామని ప్రస్తుతం త్రాగునీటి ఎద్దడి గ్రామాల్లో నెలకొనే అవకాశాలు ఉన్నందున త్రాగునీటికి, విద్యుత్ దీపాలకు, పరిశుద్ధ కార్మికుల జీతాలు తదితర వాటికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమస్యలను పరిష్కారానికి ఈ ఓ ఆర్ డి సుధాకర్ ద్వారా కృషి చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలపై సూపర్వైజర్ వివరించారు. గృహ నిర్మాణం పై ఏఈ త్రిశూల్ వివరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏపీవోశివన్న, గ్రామ కార్యదర్శులుఈరన్న, గౌరమ్మ, రాజేష్, సర్పంచులు సదానంద గౌడ్, హితేంద్ర నాగమణి, గిరిజమ్మ నరసింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## OTP, KYC, ఫిషింగ్, UPI స్కామ్‌లు వంటి ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం...

### ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో ఘనంగా సేఫర్ ఇంటర్నెట్ డే - 2026..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** అనంతపురం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కాలేజీలో సేఫర్ ఇంటర్నెట్ డే -- 2026 కార్యక్రమాన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (చీ×జ) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐసి ఏడిఐఓ టి.భారతి, ప్రొఫెసర్ డా.శివ్ కుమార్ (పరీక్ష నియంత్రణ అధికారి), కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఐసి ఐఆర్ఏడి రోల్ఔట్ మేనేజర్ సోమ్లానాయక్, ఈ–ఆఫీస్ అసోసియేట్స్ అనిల్, అభిలాష్ పాల్గొని విద్యార్థులకు అవగాహన సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, కృత్రిమ మేధ (ూా×) వినియోగం వల్ల ఏర్పడే ప్రమాదాలు గురించి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.

**సెమినార్‌లో ప్రధానంగా చర్చించిన అంశాలు**

- ఆన్‌లైన్ స్కాంలను గుర్తించే విధానాలు
- ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించే మార్గాలు
- AI డీప్‌ఫేక్‌లు, వాయిస్ క్లోనింగ్ ద్వారా జరుగుతున్న మోసాలు
- సైబర్ క్రైమ్‌ల నుండి వ్యక్తిగత సమాచార రక్షణ సోషల్ మీడియా



వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు

- అనుమానాస్పద లింకులు, న్యూస్ ఆర్టికల్స్ క్లిక్ చేసే సమయంలో జాగ్రత్తలు
- OTP, KYC, ఫిషింగ్, UPI స్కామ్‌లు వంటి ఆన్‌లైన్ మోసాలపై అవగాహన
- ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలియని లింకులు క్లిక్ చేయడం, నమ్మకంలేని వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేయడం, అపరిచితుల నుండి వచ్చిన కాల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించడం అత్యంత ప్రమాదకరం అని విద్యార్థులను హెచ్చరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎన్ఐసి ఐఆర్ఏడి రోల్ఔట్ మేనేజర్ మాట్లాడుతూ, ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా కాలేజీ అధ్యాపకులు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సైబర్ భద్రతపై చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

## ఎం ఎస్ ఎం ఈ అభివృద్ధిపై పరిశోధన చేసిన సతీష్ నాయక్ కు పీహెచ్‌డీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురము నుంచి మేనేజ్మెంట్ (ఎంబీఏ) విభాగంలో సతీష్ నాయక్ కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆయన అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో సహాయ అధ్యాపకునిగా సేవలందించారు. శ్రీ బాలాజీ పీజీ కళాశాల (ఎంబీఏ) ప్రిన్సిపాల్ డా. మాదాల సుబ్బారావు ని ప్రధాన పర్యవేక్షకుడిగా, ఆచార్య టి. నారాయణ రెడ్డి అంతర్గత పర్యవేక్షణలో, అనంతపురం జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి, వృద్ధిపై ప్రాథమిక సమాచార ఆధారంగా పరిశోధన చేసి పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధనలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవకాశాలు, ప్రభుత్వ ఆర్థిక



సహాయం, సబ్సిడీలు, సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి కల్పన, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సింగిల్ డెస్క్ పోర్టల్, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా అందుతున్న సహాయ కార్యక్రమాలు పరిశ్రమల వృద్ధికి మరియు ఉపాధి అవకాశాల పెరుగుదలకు కీలకంగా నిలుస్తున్నట్లు వెల్లడైంది. సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సహాయం, ఉపాధి కల్పన పరస్పరం ముడిపడి ఉన్నాయని, ఆధునిక సాంకేతికత స్వీకరణ ద్వారా ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని అధ్యయనం సూచించింది. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ డా. పల్లె కిషోర్, మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సతీష్ నాయక్ కు అభినందనలు తెలిపారు.



# ఉద్యోగ భద్రత కల్పించాలి

**–ఎన్ హెచ్ ఆర్ సి మెంబర్‌కు కేజీబీవీ సిబ్బంది వినతి**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ విధానంలో ఎస్.ఎస్.ఏ పథకం కింద దశాబ్దాలుగా కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత, ప్రభుత్వ అలవెన్స్ లో అందేలా చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయభారతిని స్థానిక కేజీబీవీ సిబ్బంది వినతి పత్రం అందజేశారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలను ఎన్ హెచ్ ఆర్ సి మెంబర్ విజయభారతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్నవసతులు, సౌకర్యాలు, బోధన, రక్షణ, భోజన సదుపాయాలపై విద్యార్థుల నుండి విజయభారతి వివరాలు సేకరిం చారు. అనంతరం వంటగది, విద్యార్థుల వసతి, తరగతి గదులు, రికార్డులు, ఆహారాన్ని, నిత్య వసర సరుకులను, రికార్డులను పరిశీలించారు. స్థానిక పాఠశాలలో కాంట్రాక్ట్ విధానంలో ఉపా ధ్యాయులు, ఔట్సో ర్సింగ్ విధానంలో బోధనేతర సిబ్బంది ఎస్ ఎస్ ఏ పథకంలో భాగంగా దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్నామని, పాఠశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ విధానంలో 26 మంది మహిళలు విధులు నిర్వహిస్తున్నామని, దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న నేటికీ ఉద్యోగ భద్రత, ప్రభుత్వ అలవెన్సులు, పనికి తగ్గ వేతనం లభించడం లేదన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఎనిమిది గంటల పని విధానం ఉండగా కేజీబీవీ లలో తాము 24 గంటలు విధులు నిర్వహిస్తు న్నామని, ఒక్కో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యా యుల చొప్పున 24 గంటలు అన్ని తరగతులకు విద్యా బోధన అందిస్తున్నారు. ప్రభుత్వ మార్గ నిర్దేశాల మేరకు పని దినాలు, పని వేళలు ఉన్న తాము 24 గంటలు, సెలవులలో సైతం విధులు నిర్వహిస్తున్నామన్నారు. శ్రమ దోపిడీకి గురి అవుతున్నాం అన్నారు.దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న, నేటికీ ఉద్యోగ భద్రత, పనికి తగ్గ వేతనం లభించడం లేదన్నారు. తమ సమస్యల పరిష్కారానికి గతంలో ప్రభుత్వం జీవోలు మంజూరు చేసిన అవి అమలు కావడం లేదన్నారు. తమ శ్రమను గుర్తించి తమకు ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలంటూ ఎన్ హెచ్ ఆర్ సి మెంబర్ విజయభారతికి సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఎస్ ఎస్సి పథకం క్రింద కేజీబీవీలు, విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది న్యాయమైన హక్కులను పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ఫక్రుబి టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ.సి.ఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై

# అవగాహన సదస్సు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నందు రెండవ శనివారం ఉదయం 10 గంటలకు ఏ.సి.ఎఫ్ అన్నిలేషన్ ఆఫ్ క్యాస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం సాధించిన ప్రగతి అమలైన తీరు, బహుజన వారియర్స్ జీవిత చరిత్ర, బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు మరియు ప్రసంగాలు 17 వాల్యూమ్స్ పై అవగాహన కార్యక్రమం జరుగుననీ వ్యక్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బాలబోయిని సుదర్శన్, గౌరవ అతిథులు రిటైర్డ్ జడ్జ్ కృష్ణప్ప, బిఎస్పి, బి. నాగభూషణం, కిషోర్ కుమార్ బాంబ్సఅప్ డిస్టిక్ ఇంచార్జ్ అనంతపూర్, పి నాగరాజు, ఆర్.పి.ఎస్ వ్యవస్థాపకులు, బి నారాయణప్ప, అడ్వకేట్ స్వేరియాస్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్, సాకే హరి ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ, డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ ఆర్ ఇ ఎఫ్ అనంతపూర్, డాక్టర్ నవాబ్ జాకీర్ హుస్సేన్ హ్యూమన్ రైట్స్ ఆక్టివిటీస్ జర్నలిస్ట్ పాల్గొనుచున్నారు. ఈ అవగాహన సదస్సు జరుపబడును, ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు మేధావులు సామాజిక కలిగిన వారు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనుకునే వారు మెరుగైన సమాజం తీర్చిదిద్దాలనుకున్నవారు అందరూ ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఏసిఎఫ్ అని హిలేషన్ ఆఫ్ క్యాస్ట్ అనంతపూర్ జిల్లా కోఆర్డినేటర్స్ జింకల వేణుగోపాల్, సి మహేశ్వరి, వి వరప్రసాద్, ఎన్ విజయభాస్కర్, టి, సంతోష్ తెలియజేశారు.

# మా భార్య కమ్మలు తాకట్టుపెట్టి బోర్‌లో పంపు మోటారు విడిచాను

**సంతకం చేయమని ఖాళీగా 87 వేలకు ఎస్టి మేస్ట్ వేసుకొచ్చారు**

**చేసిన పనులకు కనీసం పంచాయతీ తీర్మానం, ఏం బుక్కైన చేయండి**

**సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న ఆవేదన**



**అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 10:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమ పనితీరును ఎవరికి వారు అధికారులు సమాచారాన్ని సమస్యలను చర్చించుకునే సమయంలో అకస్మాత్తుగా ఆలదపల్లి పంచాయతీ సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న ఒక్కసారిగా అధికారుల పైన చివాకుతో చేసిన పనులకు కనీసం తీర్మానం యంబుక్కైనా చేయండి అంటూ అధికారులను నిలదీసి ఆవేదనతో అధికారులను వేడుకొన్న సంఘటన చోటు చేసుకోంది. ఆయన అధికారులను నిలదీసింది ఈ విధంగా కొంతమంది మా పంచాయతీ నుండి డీఈ మరియు ఉన్నతాధికారులకు సెక్రటరీలకు ఎవరు హరీష్ అనే అధికారికి వాళ్లు ఏం పని చేసినా తీర్మానం ఇవ్వద్దు అంటూ చెప్తారని, నేను ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్ని నేను బయటికి వెళితే కొన్ని సమస్యలు నాకు చెబుతారు నేను చేయలేకపోతున్నాను అధికారులను అడిగితే మీరు చేయకూడదు ఏ పని కూడా మేము తీర్మానం ఇచ్చేకి లేదని మొహం మీద చెబుతున్నారని సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న ఆవేదన వ్యక్తం చేశారు. అలానే కనకనపల్లి గ్రామంలో తాగునీరు సమస్య ఉందని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు బోర్ వేయించారు. వేయించిన బోరుకు మోటార్ పంపు వదిలాను దానికి మొత్తం రూపాయలు అవసరమైతే నా భార్య చెవులకు ఉన్న కమ్మలు తాకట్టు పెట్టి పనిచేయించానని ఆ పనులకు పంచాయతీ కార్యదర్శులు తీర్మానం అడిగితే నేను ఇచ్చేది లేదు మీ గ్రామంలోని నాయకులు కలిసి మాట్లాడి తర్వాత తీర్మానం ఎంబుక్కు పెడతానని మొహం మీద చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరొక్క సమస్యతో ఖాళీగా ఎస్టిమేట్ రూపాయలు 87 వేలు కు తీర్మానంలో సంతకం చేయమని అడిగారు అది కూడా చేసి పెడతాను, కానీ అది ఎక్కడ పని చేశారు ఎక్కడ పైప్లైన్ చేశారో నాకైతే తెలియదు అంటూ సర్వసభ్య సమావేశంలో చెప్పుకొచ్చారు. మిగతా మూడు లక్షలు మీరు పనులు చేసుకోండి కనీసం నాకు పంచాయతీ తీర్మానం ఎంబుక్కైనా చేసి పెట్టండి బిల్లు ఇవ్వకపోయినా పర్వాలేదు అంటూ ఆవేదనతో సభలో అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను వేడుకున్న సంఘటన సభంలో అందరి కళ్ళ ఎదుట కనబడింది. ఇదే సమస్యను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి స్థానిక సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ అన్నకు సమాచారం అందించాను ఇప్పుడు కూడా అడుగుతున్నాను నాకు న్యాయం చేయండి అని అడగడం ఘమనార్హం. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు సమాచారం అడగగా చేసిన పనులకు అన్ని తీర్మానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. అనంతరం ప్రత్యేకంగా ఓ మీటింగు కూర్చుని మాట్లాడుకోండి అంటూ ఎంపీడీవో రామారావు, ఈ ఓ ఆర్ డి ప్రసాద్ సభలో వారికి నచ్చ చెప్పారు. అనంతరం మా పంచాయతీలో చెరువు లేదు, సంత మార్కెట్ జరగదు, సోలార్ లాంటివి లేవు కేవలం ఉన్నవి 16 వందలు ఓటర్లు మాత్రమే ఏదైనా ప్రజలు అడిగిన పనులు చేసిన తర్వాత లబో లబో అంటూ చేసిన పనులకు ఇలా ఎంబుక్కైనా, తీర్మానం అయినా ఇవ్వండి మహాప్రభు అంటూ అధికారులను వేడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, ఎమ్మార్వో లక్ష్మీనరసింహం అధికారులు మరియు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.



## బీచిగానిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం బీచిగానిపల్లి సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం మండల టీడీపీ కన్వీనర్ గోవిందరెడ్డి తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి సర్పంచ్ బాలాజీ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పెనుకొండ ఎమ్మెల్యే/బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి గ్రామస్తులు రోడ్డు సమస్య తీసుకెళ్లడంతో వెంటనే 99 లక్షల వ్యయంతో రహదారి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటం ప్రభుత్వం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం



**–నెల రోజుల లోపలే అమరాపురం చెరువుకు నీళ్లు**

**–సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ వ్యాఖ్య**




**అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 10:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న మరియు ఎంపీడీవో రామారావు నేతృత్వంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి మరియు సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ హాజరైనారు. మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల పనితీరు సమస్యలపై మాట్లాడుతూ ఉండగా నాగవనపల్లి ఎంపీటీసీ నారాయణ గౌడ మరియు ఆలదపల్లి ఎంపిటీసీ కంచప్ప అడిగిన ప్రశ్న అమరాపురం చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు వస్తాయని ప్రజలను మభ్యపెట్టారని మీ పార్టీ నేతలే ఆలద పల్లి నుంచి సోషల్ మీడియా వేదికగా ఆలద పల్లి గ్రామంలో సుమారు 30కి పైగా కొత్త బోర్లు వెయ్యి అడుగుల వరకు వేయించిన నీళ్లు నీళ్లు దొరకడం కష్టంగా ఉందని, వ్యవసాయ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇది రైతుల సమస్య అని ఎవరి పార్టీని ఉద్దేశించి కాదు కేవలం రైతు శ్రేయస్సు కోసమే నీళ్లు అడుగుతున్నామని ఈ విధంగా అడిగిన వాళ్లు కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలద పల్లి నుంచి సోషల్ మీడియా వేదికగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజును కోరడం జరిగిందని ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని వారు కోరారు. ఈ విషయంపై స్పందించిన సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ నెల రోజుల లోపలే అమరాపురం చెరువును హంద్రీనీవా తాకుతాయని ఆయన హామీ ఇచ్చారు. బోర్లు వేయించిన నీళ్లు పడకపోవడం వాస్తవమే ఈ విషయంపై శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు హామీ ఇచ్చారని ఆయన తెలియజేశారు. అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ల పనితీరుపై చర్చించారు కనీసం మండల సర్వసభ్య సమావేశానికి కూడా డాక్టర్ మనోహర్ నాయక్ హాజరు కావడం కష్టంగా ఉందా అంటూ ప్రశ్న అడిగారు అనంతరం ప్రశ్నకు సమాధానంగా హాజరైన డాక్టర్లు భార్గవ్ అంబరీష్ ఆయనను చరవాణి ద్వారా సంప్రదించి సర్వసభ్య సమావేశానికి హాజరు పరిచారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ లు లక్ష్మీనారాయణ, గురుమూర్తి లకు పూలమాలలు వేసి శాలువార్త సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, తాసిల్దార్ లక్ష్మీనరసింహం, ఈఓఆర్డి ప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచులు హితేంద్ర, భాగ్యమ్మ నరసింహా మూర్తి, సదానంద్ గౌడ, ఓంకార స్వామి, కోఆప్షన్ సభ్యులు రసూల్ భాష మరియు మండలంలోని పలు శాఖల అధికారులు వ్యవసాయ అధికారి మంజునాథ్, ఏపీవో శివన్న, ఏపిఎం ముత్యాలప్ప, ఇరిగేషన్ అధికారులు భార్గవ్ మరియు పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వైసిపి వారు గతం మర్చి మాట్లాడుతున్నారు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: బాజీ మంత్రి అంబటి రాంబాబు బెయిల్ పై బయటికి వచ్చి మరో కేసులో అరెస్టు కావడం పట్ల అతని న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి ఎద్దేవా చేశారు. మండల కేంద్రమైన పెద్దవడుగూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో అక్రమ కేసులు బనాయించి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి బెయిల్ రాకుండా వారిని వయసును కూడా చూసి గౌరవించకుండా అక్రమ కేసులు బనాయించారని జైలు పంపారని నేడు మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలకు చట్ట పరంగానే చర్యలు చేపట్టాలని ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం లేదని గతంలో మీరు చేపట్టిన పనుల వల్లే మీకు ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి మాజీఱ జడ్పిటిసి చిరంజీవిలు మాజీ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అంతర్ జిల్లాల దొంగ అరెస్ట్



ఓడి చెరువు, మేజర్ న్యూస్: పోలీసుల కళ్లు కప్పి తిరుగుతున్న అంతర్ జిల్లాల దొంగను అరెస్ట్ చేసినట్లు నల్లమాడ సీఐ శ్రీనివాస్, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి లు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐతావు, ఎస్ఐలు వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇటీవల కాలంలో జరుగుతున్న దొంగతనాలకు తావు లేకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి కి రాబడిన సమాచారం మేరకు మండల పరిధిలోని మామిళ్ళకుంట్లపల్లి గ్రామానికి చెందిన నగిరిగిరి గంగరాజు ఇదివరకే సుమారు 15 కేసులలో ముద్దాయిని తెలిపారు. ఇతనిపై ఓడిసి, నల్లమాడ, కదిరి, బుక్కపట్నం, తలుపుల, అమడగూరు ప్రాంతాల్లోని దేవాలయాల్లో హుండీలు, రైతుల పొలాల్లో ట్రాన్స్ఫార్మర్ల లో కాపర్ వైరుచోరీ చేసే కేసుల్లో గంగరాజును డబురు వారి పల్లి గ్రామ రైతు నరసింహారెడ్డి పొలం వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ముద్దాయి వద్ద నుంచి 50 కిలోల కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం సంబంధిత పోలీస్ స్టేషన్లలో పాత కేసులకు సంబంధించి సమీక్ష నిర్వహించడం జరుగుతుందని సీఐ తెలిపారు. ప్రజలకు దొంగల బారిన పడకుండా ఉండటానికి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ముఖ్యమైన ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బంధువుల ఊర్లకు వెళ్లాలనుకునేవారు ఐదు రోజుల ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. ముద్దాయి కెసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసిన ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### – సీఐటీయూ, సీపీఎం నాయకుల పిలుపు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, తద్వారా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున పిలుపునిచ్చారు. సమ్మెకు సంబందించిన బుక్లెట్లను పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు నాగరాజు, నాయకులు మధు, తిమ్మరాజు, రమేష్, రవి, అశోక్, రామంజి, బాబు, కృష్ణ, మారెన్న తదితరులు పాల్గొన్నారు.



### ప్రజల దృష్టిని మరల్చేందుకే

# డైవర్షన్ పాలిటిక్స్

- -20 నెలల పాలనలో ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతితో ప్రజలలో వ్యతిరేకత
- తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కలపలేదని ల్యాబ్ నివేదికలిచ్చిన దుష్ప్రచారం ఆపడం లేదు
- -ముఖ్యమంత్రి చంద్రబాబు కోట్లాదిమంది హిందువుల మనోభావాన్ని దెబ్బతీశారు
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి విమర్శ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, 20 నెలల పాలనలో కూటమి ప్రభుత్వ అవినీతి పాలనతో.. ప్రజల్లో వ్యతిరేకత రావడంతో.. వీటిని కప్పిపుచ్చుకునేందుకే.. ముఖ్యమంత్రి చంద్రబాబు... తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో.. కల్తి కలిపారని.. రాష్ట్ర ప్రజల దృష్టిను మరల్చేందుకే.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని.. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగుసార్లు ముఖ్యమంత్రి ఇప్పటివరకు అయ్యారని, అయితే ఎప్పుడు లేనంత అభద్రత భావం, పాలనపై నమ్మకము లేకపోవడం ప్రస్తుతం చంద్రబాబులో నెలకొందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు కల్తిమద్యం, వివేకానంద హత్య, శ్రీవారి లడ్డులో కల్తీ పేరుతో వైసిపి పై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తిరుమల లడ్డు ప్రసాదంలో.. జంతువుల కొవ్వు కలపలేదని.. ఎన్ డి ఆర్ ఏ, ఎం డిబిబి ల్యాబ్ లు తేల్చినా.., చెట్టు నివేదికలో వాస్తవాలు బయటకు రాకపోవడంతో రుచించక చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దుష్ప్రచారాలు ఆపడం లేదన్నారు. చంద్రబాబు తాను చెప్పిందే సుప్రీంకోర్టు, సిబిఐ నివేదికలలో రావాలని అన్నట్లు ఆయన ధోరణి ఉందన్నారు. తిరుమల లడ్డు ప్రసాదంలో.. కల్తీ నీ పేరుతో.. కోట్లాదిమంది హిందువుల ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు మహిళలకు నెలల రూ.15 00 ఇస్తామని హామీలు ఇచ్చారని, నిరుద్యోగ భృతి రూ. 3000 ఇస్తానన్న హామీలు రెండేళ్లు గడుసున్న గాలికి వదిలేసారని, రాష్ట్రంలో వైసీపీ కు ప్రజలలో ఆదరణ పెరుగుతుండడంతో... చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు జగన్ ఫోబియా పట్టుకుందని ఆయన అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ పక్కనపెట్టి.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల.. అమలుపై దృష్టి పెట్టి.. ప్రజలకు మంచి పరిపాలన ఇచ్చే అందించేలా దిష్టిపెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పెన్నోబిలేసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి సూర్యఘర్ విద్యుత్ యోజనపై

# అవగాహన కార్యక్రమం







**కొత్తచెరువు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం 10 జనవరి 2026 నాడు శ్రీ సత్య సాయి జిల్లా, కొత్తచెరువు మండలంలో నిర్వహించబడిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ విద్యుత్ యోజన ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ గారి నేతృత్వంలో, సూపరింటెండింగ్ ఇంజనీర్ , శ్రీ సత్య సాయి జిల్లా; ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , పుట్టపర్తి; డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , పుట్టపర్తి; మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , కొత్తచెరువు వారి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి సూర్యఘర్ విద్యుత్ యోజన కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15 2024 నా ప్రారంభించిన ప్రతిష్టాత్మక పథకం అని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను వివరించి, గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ప్రయోజనాలను వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాకుండా పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతుందని తెలిపారు. సబ్సిడీ ప్రయోజనలు 1KW - 30,000/- , 2KW - 60,000/-, 3KW - 78,000/- కలెక్టర్ గారు రైతులు, గృహ వినియోగదారులు మరియు వాణిజ్య వినియోగదారులు ఈ పథకం ద్వారా లభించే సబ్సిడీని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ యోజన ద్వారా వినియోగదారులకు ఆర్థిక లాభాలు చేకూరడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ప్రభుత్వ సబ్సిడీని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### – కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని.. ఈనెల 12న దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నగర ప్రధాన వీధుల గుండా.. సాగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం,వైయస్ఆర్ టియు జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, యజమానులకు విపరీత లాభాలు తీసుకొస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం ముందు నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తోందన్నారు. ఇంతవరకూ అమలవుతున్న కనీస వేతనాల చట్టం, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేశారని తెలిపారు. ఈ 11 ఏళ్ల కాలంలో పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు దోచిపెట్టారని దుయ్యబట్టారు. భూములు, గనులను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు సమగ్ర చట్టం లేదని, గ్రామీణ ప్రాంతంలో అమలు చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, స్కీముగా మార్చారని, కేంద్రం ఇచ్చే నిధుల్లో కోత పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మద్దతునిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర కార్యదర్శి కృష్ణుడు,సిఐటియు నగర కార్యదర్శి ముత్తూజ,జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్,ఏఐసిసిటియు నాయకులు వేమన,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాజు,నాయకులుశివకృష్ణ,వేణుగోపాల్,తిరుమలేసు,కృష్ణానాయక్,ప్రవీన్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## త్రాగు నీరు లేక గ్రామ ప్రజలు విలవిల

**నార్పల మేజర్ న్యూస్:** మండలంలోని జంగంరెడ్డిపల్లిలో పంచాయతీ బోరును పరిరక్షించాలని సిపిఐ నాయకులు ఎంపీడీవో మమతాదేవికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గంగాదర్ మాట్లాడుతు ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 44 లో పంచాయతీ బోరు ఉందని, 15 అడుగుల దగ్గరలో ఒక వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బోరు వేయడం జరిగిందన్నారు. ఆ బోర్ వల్ల పంచాయతీ బోరులో నీరు లేకపోవడం వల్ల ఆ గ్రామ ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బోరుకు సంబంధిత రైతు పంట పండిన తర్వాత బోర్ నిలుపు వేస్తానని రెవెన్యూ, పంచాయతీ అధికారులకు చెప్పిన వ్యక్తి ఇప్పటికీ సంవత్సరం పైన గడుస్తున్నా కూడా అక్రమంగా వేసిన బోరును తొలగించడం లేదన్నారు. ఈ రోజుల్లోనే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఇంకా ఎలా ఉంటుందోనని వాటి పై ప్రభుత్వ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలంలోని ఇంచార్జ్ హాలుకూరు కాంతారాజుచే వైయస్సార్సీపి పార్టీ లో పంచాయితీ

### – అనుబంధ కమిటీలు ఏర్పాటు

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం శంకరగల్లు పంచాయతీ లో వైయస్సార్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ కమిటీ మరియు అనుబంధ విభాగాల కమిటీ ఏర్పాటు మరియు డిజిటలేషన్ ఐడీ కార్డు చేసుకోవాలని సూచిస్తూ పంచాయతీ కమిటీ వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు మండల్ కన్వీనర్ డియల్ గౌడ , మాజీ ఒకలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగన్న పంచాయతీ కన్వీనర్ హరీష్ మరియు శంకర్ గల్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాగేంద్రప్ప వీర్కేతరాయప్ప మనోహర్ రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓ రైతన్న పొలం పిలుస్తుంది రండి



**నార్పల మేజర్ న్యూస్:** మండలంలోని నడిమి దొడ్డి గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీ చన్న వీర స్వామి , మండల ఉద్యాన శాఖ అధికారి శ్రీ నెట్టికంటయ్య, వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట నుండి శాస్త్రవేత్త శ్రీమతి కళ్యాణి , అలాగే కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి నుండి శాస్త్రవేత్త శ్రీ కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొని రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా అమలులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు. వేరుశనగ, మొక్కజొన్న, కరివేపాకు, చీని పంటలలో పాటించాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తలు సవివరంగా వివరించారు. పురుగులు, తెగుళ్ల నియంత్రణ, సమర్థవంతమైన మందుల వినియోగం, ఖర్చు తగ్గిస్తూ దిగుబడి పెంచుకునే పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులుతదితరులు పాల్గొనడం జరిగినది.

## రాజకీయ కారణాలతో.. ఆర్డిటి ఎఫ్ సిఆర్ఏ రెన్యూవల్ చేయకపోవడం దుర్మార్గం

### – ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలలకు ఆర్డిటీ సేవలు వెలకట్టలేనివి

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్

**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు కీలక సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరి వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ఆరోపించారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామితో కలిసి సిపిఐ కార్యాలయంలో విలేకరులతో డి.జగదీష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎడారి కాబోతుందని ఇక్కడ పేదరికము అధికంగా ఉందనే విషయాన్ని రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు నిర్మించి సవంత్సరములో విదేశీ ఆర్థిక సహకారంతో పేదరిక నిర్మూలనకు కంకణం కట్టుకున్న ఆర్ డి టి ఎఫ్‌సిఆర్ఏ నిధుల రిన్యూవల్ నిలిపివేయడం ద్వారా ఆర్డిటిని రాష్ట్రం నుంచి తరిమివేయాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి నినాదాలు చేస్తూ, మరోవైపు నిస్వార్థ సేవలు అందిస్తున్న సంస్థలను అణిచివేయడం ప్రజావ్యతిరేక విధానానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ వివిధ ప్రాంతాల్లో ఆసుపత్రుల మూసివేతకు కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలే కారణమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎఫ్‌సిఆర్ఏ సమస్య పరిష్కరిస్తామని చెప్పిన హామీలు అమలుకాకపోవడం రాజకీయ



అవకాశవాదాన్ని బయటపెడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ప్రజలకు ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ వంటి పథకాల విషయంలో కేంద్రంపై ప్రశ్నించకుండా, మోడీ--అమిత్ షా అనుకూల వైఖరి అవలంబించడం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. ఆర్డిటి లాంటి సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోతే, తిరిగి తీసుకురావడం సాధ్యం కాదని హెచ్చరించారు. ఈ అంశంపై పార్లమెంటులో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఆర్డిటి పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజా ఉద్యమం అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 14న అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జగదీష్ తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, అల్లీపూరా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం

### -ఊరి బడులను కాపాడుదాం.

### -విద్యారంగ పరిరక్షణకు నడుం బిగిద్దాం.

### – పోస్టర్లను ఆవిష్కరించిన మడకశిర యుటిఎఫ్.



**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి గ్రామాలలో ఉన్న ప్రభుత్వ బడులను కాపాడుదామని సత్యసాయి జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మా లింగప్ప, జోగప్ప తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో ఉన్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ భవన ప్రాంగణంలో మంగళవారం మడకశిర యుటిఎఫ్ ఆధ్వర్యంలో "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం. ఊరి బడిని కాపాడుకుందాం" అనే పోస్టర్లను వారు విడుదల చేశారు.. ఈ సందర్భంగా శ్రీ సత్య జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కే. భూతన్న మరియు జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ "అధ్యయనము అధ్యాపనము సామాజిక స్పృహతో సమాజ అభివృద్ధి కాంక్షిస్తున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అంటూ, బడి అంటే ఉపాధ్యాయులు, విద్యార్థి, నాలుగు గోడలు, సిలబస్, పరీక్షలు, ర్యాంకులు మాత్రమే కాదన్నారు.. ఈ బడి చుట్టూ సమాజం ఉందని, భవిష్యత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు తీర్చగలిగిన వనరులుగా మారాలనే ది విద్య యొక్క లక్ష్యమన్నారు. కావున ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయు లందరి బాధ్యతని, భావిభారత పౌరులను సమాజం పట్ల బాధ్యతగా, కుటుంబం పట్ల గౌరవంగా, తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే పౌరుడుగా తయారు చేయటం మన బాధ్యతగా భావించి పని చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. 2026-27 నూతన అకాడమిక్ సంవత్సరం 2026 జూన్ ప్రారంభం కాబోతుందని,. బడి ఈడు కలిగిన పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే విధంగా ఉపాధ్యాయులుగా మనం ప్రత్యేక భాధ్యతలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ బడి పట్ల నమ్మకాన్ని కలిగించే బాధ్యతను కూడా ఉపాధ్యాయులు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు ప్రభుత్వ బడి నీతి, నిజాయితీగా కులమత బేధం లేకుండా అందరం కలిసి ఉండే సమానత్వ భావం నేర్పిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల చదువు మన భవిష్యత్తుకు భరోసా నిస్తూ మనకి ఆర్థిక శక్తి నిచ్చిందన్నారు.. ఇప్పుడు అలాంటి బడి బలహీనం కాకుండా బలోపేతం కోసం మనం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ బడిలో ఉన్న సదుపాయాలని పిల్లల తల్లిదండ్రులకు చెప్పి, వారిలో ప్రభుత్వ బడిపై నమ్మకాన్ని కలిగించాలని, మీ బిడ్డలను భావిభారత పౌరులుగా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన మనుషులుగా తీర్చిదిద్దుతామనే ఒక భరోసా, నమ్మకాన్ని సమాజానికి కల్పించే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.. అందుకోసమే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి నుండి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు సూచించారు. ఈ బృహత్తరమైన కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు , కార్యకర్తలే కాకుండా ఉపాధ్యాయ మిత్రులందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీదేవి, శాంతమ్మ, యుటిఎఫ్ తాలూకా సమన్వయకర్త టి.మూడ్ల గిరియప్ప, మండల గౌరవ అధ్యక్షులు ఈ. నరసింహమూర్తి, కోశాధికారి బి ఈశ్వరప్ప, సీనియర్ నాయకులు సి.పి. రవీంద్ర, వి. హనుమంతరాయ, నవీన్, శివన్న, సురేష్, అశోక్,సూర్య ప్రకాష్, కొత్తరాయుడు పాల్గొన్నారు.

## కాపులను బీసీల్లో చచ్చేందుకు అసెంబ్లీలో చర్చించాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** 11 నుండి జరిగే అసెంబ్లీ సమావేశం లో రాష్ట్రం లోని బలిజ కాపు ,కులస్తులు సమస్య , బీసీల్లో చేర్చే విషయంపై చర్చించాలని కాపు సంఘం నాయకులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి విన్నవించారు. మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గ కాపు సంఘం నాయకులు చింత దామోదర్, ఒడిసి జయచంద్ర బాలగంగాధర్, మణి కుమారి కోరారు. 1960"ముందు బీసీ. లుగా ఉన్న వారిని అప్పటి ప్రభుత్వం ఓసీలుగా మార్చడం జరిగిందనీ, అప్పటినుండి ఇప్పటి వరుకు ఎన్నో సార్లు కమిషన్ కమిటీ లు వేశారనీ కానీ అసెంబ్లీలో ఇంతవరకు చర్చ జరగలేదని తెలిపారు. గత మూడు అసంబ్లీ ఎన్నికల ముందు ముఖ్య మంత్రి. చంద్రబాబు నాయుడు . ఇప్పటి నాయకులు. ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ . మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నిక ల సమయం లో ఇచ్చిన వాగ్దానం మేరకు అసెంబ్లీ లో ఆమోదం లభించేలా చూడాలని కోరారు. విద్యార్థులకు కాపు రుణాలు, మండలానికో కాపు భవనం, ప్రభుత్వ నిధులతో నిర్మించి ఇవ్వాలనీ. ఈ నెల 16"జరిగే శ్రీకృష్ణదేవరాయల జయంతిని రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని , ప్రభుత్వం తరపున వేడుక నిర్వ హించాలి పట్టాభిసేక మహోత్సవం."శ్రీకృష్ణ దేవరాయలవారి విగ్రహాల ఏర్పాటు కు ప్రభుత్వ స్థలము ల లో ఏర్పాటు చేసుకొనుటకు అన్ని అనుమతులు ఇవ్వాలి. భావితరాలు కు తెలిసే విధంగా విద్యార్థుల పాఠ్య పుస్తకం కం లో ప్రచురీంచాలి. అనే విషయాలను సత్యసాయి జిల్లా బలిజ సంగం తరుపున వినతి ని రేపు జరిగే అసెంబ్లీ లో ప్రస్తావించి ప్రభుత్వ పెద్దలకు తెలియ జెయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమం లో బలిజ సంగ నాయకులు. చింతా. దామోదర్, బాలగంగాధర్ రాము, ఒడిసికన్వీనర్ జయచంద్ర మోహన్ కొత్త చెరువు. గూడా సోమ శేఖర్ సమ్మిటి చంద్ర కన్వీనర్ రామకృష్ణ శ్రీనివాసులు పూల శివప్రసాద్.నల్లమాడ మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడు ధర్మతేజ జన్మదిన వేడుకలకు పోటెత్తిన అభిమానులు..

**పార్టీలకు అతీతంగా యువ నాయకునికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**ధర్మతేజకు స్పెషల్ గిఫ్ట్ తో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**





**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :::** తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పని చేస్తూ నిత్యం ప్రజాల సమస్యలను పరిష్కరించడానికి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజా వేదికలో నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటు పార్టీలకు అతీతంగా సమస్యలను తన దృష్టికి వస్తే పరిష్కరించే దిశగా పనిచేస్తున్న టిడిపి యువ నాయకులు ధర్మతేజ జన్మదిన వేడుకలు ఎస్ఆర్సి కన్ సెక్షన్ కార్యాలయంలో ధర్మ తేజ అభిమానులు భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు అడుగుజాడలలో నడుస్తూ మామకు అన్ని తానే చూసుకునే యువ నాయకుడు ధర్మతేజకు ఎమ్మెల్యే స్పెషల్ గిఫ్ట్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా ధర్మతేజకు శుభాకాంక్షలు తెలపడం నియోజకవర్గంలో చర్చగా మారింది. అనంతరం పట్టణంలోని శివాలయంలో శివ స్వామి భక్తాదులకు ధర్మ తేజ అన్నదాన కార్యక్రమం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ తో ధర్మతేజ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ అందుబాటులో ఉంటానని రాబోయే రోజుల్లో ప్రజలకు పార్టీలకు అతీతంగా సేవలు అందించడమే నా ముఖ్య ఉద్దేశమని ధర్మతేజ పేర్కొన్నారు.









## గ్రామీణ ప్రజల ఆర్థిక భద్రతే తపాలా శాఖ ధ్యేయం



**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:-** గ్రామీణ ప్రజల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పించడమే తపాలా శాఖ ప్రధాన లక్ష్యమని హిందూపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీ రెడ్డి బాషా తెలిపారు. మండల కేంద్రంలో తపాలా శాఖ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తపాలా సిబ్బంది కేవలం ఉద్యోగులు మాత్రమే కాకుండా సమాజానికి ఆర్థిక శిల్పులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పీఎల్ఐ, ఆర్పీఎల్ఐ పథకాలు దేశంలోనే తక్కువ ప్రీమియంతో అధిక బోనస్ అందించే భద్రతా కవచాలని పేర్కొంటూ ప్రతి కుటుంబానికి బీమా రక్షణ చేరాలని సూచించారు. సేవింగ్స్ బ్యాంక్, ఐపీపీబీ ఖాతాల ద్వారా ప్రజలను ఆర్థిక సమావేశంలోకి తీసుకువచ్చి డిజిటల్ ఇండియాలో భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ జి. శ్రీనివాసరావు, చిలమత్తూరు సబ్ పోస్టుమాస్టర్ హరినాథ్, సందీప్, తపాలా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ రథోత్సవ ఆహ్వాన పత్రికలు విడుదల



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** శివరాత్రి పండుగ లేపాక్షి లో ఘనంగా జరగనున్నాయి , పండుగ సందర్భంగా లేపాక్షి లో వెలిసిన వీరభద్ర స్వాముల వారి రథోత్సవం ఘనంగా సాగనుంది. ఈ సందర్భంగా ఈ ఏడాది ఆలయ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ఈనెల 14 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా సాగనున్నాయి. 14 వ తేదీన మహాగణపతి హోమం తో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. అదేవిధంగా సాయంత్రం గ్రామోత్సవం, ధ్వజారోహణం, అంకురార్పణ కార్యక్రమాలు ఉంటాయి, 15 వ తేదీన ఉదయం 8 గంటలకు స్వామివారికి అభిషేకములు, 10 గంటలకు దీపోత్సవం, రుద్ర హోమము, 11 గంటలకు వృషభవాహనోత్సవము , 12 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, ఐదు గంటలకు నాలుగు యామపూజలు, రాత్రి 7 గంటల నుండి మరసటి రోజు తెల్లవారుజామున 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు , 16 వ తేదీన ఉదయం 9 గంటలకు అభిషేకార్చనలు, 10 గంటలకు సింహ వాహనోత్సవము, 11 గంటలకు చండీ హోమం, ఒకటిన్నరకు మహా పూర్ణాహుతి కార్యక్రమం, ముత్యాల పల్లకి, కీలు గుర్రాల ప్రదర్శన, 18వ తేదీన ఉదయం అభిషేక అర్చనలు, వసంతోత్సవం, ధ్వజ అవరోహన, రాత్రి 7 గంటలకు శయనోత్సవము ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలను విడుదల చేసి తెలపడం జరిగింది , శివరాత్రి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని అన్నారు, ఆహ్వాన పత్రికలు విడుదల కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి నరసింహారాజు, ఈవో నరసింహమూర్తి , పురావస్తు శాఖ అధికారి రాము, అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కోసం ఢిల్లీ వరకు పోరాటం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో 50 సంవత్సరాలుగా.. పేదరిక నిర్మూలనకు సేవలందించిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కోసం గ్రామస్థాయి నుండి... రాజధాని ఢిల్లీ వరకు ఆర్ డి టి లబ్ధిదారులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని దళిత, రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం పట్టణంలో మంగళవారం మందల రమేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ట్రస్టు చేయాలేని అభివృద్ధినీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలనకు.. విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, పొదుపు సంఘాలు, సంస్థ ద్వారా వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి.. జిల్లా ప్రజలతో.. విడదీయని అనుబంధం ఉందని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చి అన్నం పెట్టిన.. సంస్థను.. మూసి వేసే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు హెచ్. అక్కులప్ప, టైలర్ వన్నూరుస్వామి, వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ సర్పంచ్ తేనగల్లు లింగన్న, మాజీ జడ్పీటీసీ కుందుర్పి రాజగోపాల్, మాజీ సర్పంచ్ బాబురావు, టిడిపి నాయకులు ఓబుగానిపల్లి సుబ్బరాయప్ప , రాళ్ళ అనంతపురం ముత్యాలు, జేఏసీ కన్వీనర్ సాకే హరి, కుంటిమిద్దె ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.



## మానసిక జబ్బులపై అవగాహన

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి మానసిక వైద్య నిపుణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్ శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో ఏఎన్ఎం లకు, ఏంఎల్ హెచ్ పి లకు మగ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి మానసిక జబ్బుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల ఆశాడే రోజు మానసిక జబ్బులు ఉన్న రోగులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్ ఈశ్వరయ్య, పి హెచ్ ఎన్ పి చిలకమ్మా హాజరయ్యారు.

## నేటి నుండి శ్రీశైల నడక భక్తులకు అన్నసంతర్పణ

### – సరుకులతో తరలివెళ్లిన కాంతారెడ్డి బృందం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి నడక మార్గంలో వెళ్లే నడక భక్తులకు 4 రోజుల పాటు అన్నసంతర్పణ చేయడానికి ఆర్.టీ. లక్ష్మీకాంతారెడ్డి బృందం మంగళవారం సరుకుల లారీతో రాయదుర్గం నుండి బయలుదేరింది. ఈ సందర్భంగా ఆర్టీ లక్ష్మీ కాంతారెడ్డి మాట్లాడుతూ నల్లమల అడవుల్లో హటకేశ్వరం వెనుక వైపున ఉన్న కాలి నడక దారిలో నేటి ( 11వ తేదీ) నుండి 14వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అల్పాహారం తో పాటు అన్నదానం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ఈ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. గతేడాది 25 వేల మంది నడక భక్తులకు అన్నసంతర్పణ చేసినట్లు వెల్లడించారు. ఈ ఏడాది 30 వేల మందికి అన్నసంతర్పణ చేయడానికి సరిపడా సరుకులు తీసుకెళుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, యోగానంద గౌడ, కొండాపురం రామన్న, హనుమేష్ తదితర మిత్రబృందం పాల్గొన్నారు.

## పండుగ రోజు తరగతులు వద్దు.. ఆపస్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పండుగ రోజున సెలవు ఇవ్వకుండా పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించడం సరికాదని ఆరోజు తరగతుల నిర్వహణకు మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము (ఆపస్) అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచే దిశగా ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ షెడ్యూల్ మేరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారని దీన్ని పండుగ రోజు రద్దు చేయాలన్నారు. మహాశివరాత్రి మరుసటి రోజున స్థానిక సెలవుగా ప్రకటించేందుకు వీలుగా ఆ రోజు జరగాల్సిన బయాలజీ పరీక్షను వాయిదా వేయాలని కోరారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఉపాధ్యాయులు ఇప్పటికే వారానికి ఆరు రోజులు పాఠశాల విధులకు హాజరవుతూనే సెలవు రోజుల్లో కూడా విరామం లేకుండా పనిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో పండుగ రోజు కూడా పాఠశాలకు పంపడం సమంజసం కాదన్నారు. అలాగే పండుగ రోజుల్లో విరామం ఇస్తే విద్యార్థుల్లో నెలకొన్న మానసిక ఒత్తిడి తగ్గి మరింత ఉత్సాహంతో చదివే అవకాశం ఉంటుంది. కావున మహాశివరాత్రి పండుగ రోజున 100 రోజుల యాక్షన్ ప్లాన్ మినహాయింపు ఇవ్వాలని కోరారు.

## " దక్షిణ కోస్తా రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయండి.."

### – రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో చంద్రబాబు..



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణం జారీచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి సంబంధించి మంగళవారం ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సాయంత్రం కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు రైల్వే సమస్యలపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని,నూతన రైలుమార్గాలు, రైలుసర్వీసు లను ప్రారంభించాలని కోరుతూ సీఎం చంద్రబాబు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లు హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై,చెన్నై–బెంగళూరులను కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి, రైల్వేమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు ప్రస్తావించిన ప్రధాన అంశాలు…బెంగళూరు–చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్ తిరుపతి మీదుగా వెళ్లే విధంగా మార్పులు చేయాలని, దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన రైల్వే మంత్రిని కోరారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతుల కోసం 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లను కేటాయించాలని, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి,అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లను ఏర్పాటు చేయాలని, ఉత్తర–దక్షిణ భారతాన్ని అనుసంధానించేలా ఇటార్సీ–విజయవాడ మధ్య ప్రత్యేక సరుకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలని, ఆంధ్రప్రదేశ్ లోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్–చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ను ఏర్పాటు చేయాలని, రాయలసీమతోపాటు మారుమూల గిరిజన ప్రాంతాలను కలుపుతూ వివిధ నూతన రైలుమార్గాల ప్రతిపాదనలకు ఆమోదించాలని, విశాఖపట్నం–విజయవాడ మధ్య హై స్పీడ్, విజయవాడ–కర్నూలు మధ్య సెమీ హై స్పీడ్, తిరుపతి–చిత్తూరు మధ్య హై స్పీడ్ లింక్ కారిడార్‌లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరినట్లు రైల్వే బోర్డు వర్గాలు తెలిపాయి. అలాగే హైదరాబాద్–శ్రీశైలం–మార్కాపురం నూతన రైలుమార్గం నిర్మాణం పూర్తి అయితే శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించాలని, తిరుపతి మీదుగా విజయవాడ–బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రారంభించాలని, ప్రజల సౌకర్యార్థం కుప్పం రైల్వే స్టేషన్ లో పలు రైలు సర్వీసులకు, స్టాపింగ్ ఇవ్వడంతోపాటు రైలుబోగీ నిర్వహణ టెర్మినల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైల్వే మంత్రిత్వశాఖ వర్గాల సమాచారం.

## యోగ సేతు పోస్టర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య సుదర్శన్ రావు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** భారతీయ యోగా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ సహకారంతో ఫిబ్రవరి 2026 ఫిబ్రవరి 13 వ తేదిన నెల్లూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో యోగ సేతు అనే జాతీయ స్థాయి ఒక రోజు యోగా సదస్సును ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సు యువ మనస్ స్వస్థ్య, నషా ముక్త్ భారత్ అభియాన్ అనే ప్రధాన ఆశయాలతో యువతలో మానసిక ఆరోగ్యం, వ్యసన విముక్తి, సమగ్ర ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోందని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం అనంతపురంలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన రావు చేతుల మీదుగా అధికారికంగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యజ్ఞేష్ సింగ్ కన్వీనర్ యోగా సేతు, భారతీయ యోగా సంఘం (ఆంధ్రప్రదేశ్), డా. జి మమత (ఎన్ఎస్ఎస్ రాష్ట్ర సమన్వయకర్త), ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా జెఎన్‌టీయూ అనంతపురం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఏ. శ్రీనివాస రావు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సదస్సుకు భారతీయ యోగా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య కంభంపాటి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించనున్నారు. ప్రత్యేక అతిథిగా భారతీయ యోగా సంఘం కార్యదర్శి ఆచార్య ఆర్. ఎలంగోవన్ పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమానికి నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు ఆతిథ్య సంస్థగా వ్యవహరిస్తోంది. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా యోగా, మానసిక ఆరోగ్యం, యువత సంక్షేమం, వ్యసన విముక్తి అంశాలపై నిపుణుల ప్రసంగాలు, చర్చలు జరుగనున్నాయని. యువత, విద్యార్థులు, అధ్యాపకులు, యోగా సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## అంతర్జాతీయ రంగస్థలం దినోత్సవం..

### లలిత కళాపరిషత్ కార్యదర్శి లాయర్ పద్మజకు ఘన సత్కారం

### అనంత కళాకారులకు అందిస్తున్న సేవలను కొనియాడిన ముఖ్య అతిధులు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అంతర్జాతీయ రంగస్థల దినోత్సవాన్ని గుంటూరు వేదికగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు పత్తి పుల్లారావు, వేదిక అధ్యక్షులు డాక్టర్ సురేష్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ పరిషత్ ల అధ్యక్ష, కార్యదర్శులను వారు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా అనంతపురం లలిత కళా పరిషత్ కార్యదర్శి లాయర్ గాజుల పద్మజ కు దుశ్యాలువ కప్పి, మేమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. అనంత కళాకారులకు కల్లూరు సుబ్బారావు లలిత కళా పరిషత్ తరపున కార్యదర్శి పద్మజ అందిస్తున్న సేవలను ముఖ్య అతిథులు కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## శివరాత్రి విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీతలపై ప్రచారం..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఫిబ్రవరి 15 న శివరాత్రి పండుగ పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం– ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక అనంతపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం పట్టణంలోని ఆరవేటినగర్, బిందెల కాలనీ లలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాల ప్రచారం, శివరాత్రి పండుగ పై ప్రచారం చేశారు. కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక, అనంతపురం కమిటీ అధ్యక్షుడు సభ్యులు మల్లికార్జున, సుధాకర్, నరేశ్ , ఇందిర, నీలావతి, లక్ష్మీ దేవి, లలితమ్మ, నాగేశ్వరి, నాగ మణి లు పాల్గొన్నారు.